


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**మంగళవారం** డిసెంబరు 19,2023

శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం - హేమంత ఋతువుమార్గశిర మాసం - శుక్ల పక్షంతిథి:సప్తమి సా4.00వరకువారం:మంగళవారం (భౌమ్యవాసరే) నక్షత్రం:పూర్వాభాద్ర తె3.12 వరకు యోగం:సిద్ధి రా10.12వరకుకరణం:వణిజ సా4.00 వరకు తదుపరి విష్టి రా2.58 వరకువర్జ్యం:ఉ10.46 - 12.16దుర్ముహూర్తము:ఉ 8.39 - 9.23 రా10.38 - 11.30అమృతకాలం:రా7.44 - 9.14రాహుకాలం:మ3.00 - 30యమగండ/కేతుకాలం: ఉ9.00 -10.30

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 94 వైఎస్ఆర్/కడప మంగళవారం, 19 డిసెంబర్ 2023 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 94 YSR/KADAPA Tuesday, 19 December 2023 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# ప్రతీ ఇంట్లో దిశ, ఆరోగ్యశ్రీ యాప్‌లు ఉండాలి

## సీఎం జగన్

గుంటూరు: డిసెంబర్ 18 (తరణం బ్యూరో)పేదవాడికి ఆరోగ్యశ్రీని మరింత చేరువ చేసే ఉద్దేశంతోనే అవగాహన కార్యక్రమం ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.సోమవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రాంభించారు. పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ ఓ వరమని.. అందుకే దాని పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారాయన."దేశంలో ఎక్కడా లేని విధంగా పేదవాడికి ఖరీదైన వైద్యం అందిస్తున్నాం. వైద్యం కోసం ఖర్చు రూ.1000 దాటితే ఆరోగ్యశ్రీ కిందకు వస్తుంది. ఇక నుంచి ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతున్నాం. ఆరోగ్యశ్రీ చికిత్సల సంఖ్యను పెంచాం. రాష్ట్రవ్యాప్తంగా 2 వేల 513 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నాం. ఏ పేదవాడు వైద్యం కోసం అప్పులు కాకూడదని అడుగులు వేస్తున్నాం.విప్లవాత్మక మార్పులుఇవాళ్టి నుంచి ఏపీలో కొత్త ఫీచర్లతో ఆరోగ్యశ్రీ స్మార్ట్‌కార్డుల పంపిణీ జరుగుతుంది. క్యూఆర్ కోడ్‌తో కార్డులో లబ్ధిదారుని ఫొటో, ఆరోగ్య వివరాలు ఉంటాయి. ఆరోగ్యశ్రీ మార్పులు.. విప్లవాత్మకమైన మార్పులు. ఆరోగ్యశ్రీ సేవల్ని ప్రతీ ఒక్కరికీ విస్తరించాలన్నదే లక్ష్యం. రాష్ట్రంలోని 1.4 కోట్ల మందిని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చాం. రాష్ట్రంలో కొత్తగా మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నాం. పార్లమెంట్ స్థానానికి ఒక మెడికల్ కాలేజీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేదవాడికి ఆరోగ్యశ్రీని మరింత చేరువ చేయడమే లక్ష్యం. పేదలకు ఆరోగ్యశ్రీ ఒక వరం.ప్రతీ ఇంట తప్పనిసరిప్రతీ ఇంట్లో దిశ, ఆరోగ్యశ్రీ యాప్‌లు ఉండాలి. ఆరోగ్యశ్రీ కొత్త కార్డుల్లో పేషెంట్‌కు సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయి. క్యూఆర్ కోడ్ ద్వారా పేషెంట్ వివరాలు అన్నీ డాక్టర్లకు తెలుస్తాయి. ఆరోగ్య శ్రీ సేవల గురించి తెలియని వ్యక్తి ఎవ్వరూ ఉండకూడదు. ఇప్పటికే డోర్ డెలివరీకి సంబంధించి ట్రయల్ రన్ స్టార్ట్ చేశాం. ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స పొందిన వారికి మందులు ఉచితంగా డోర్ డెలివరీ చేస్తాం.గత ప్రభుత్వంతో పోలిస్తే..రాష్ట్రంలో ఎలాంటి పరిమితులు లేకుండా ఆరోగ్య శ్రీ సేవలు అందిస్తున్నాం. కాన్సర్‌లాంటి వ్యాధులకు సైతం ఆరోగ్య శ్రీ వర్తింపజేశామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 104,108 వాహనాలు కూడా సరిగ్గా వచ్చేవి కావు. ఇవాళ ఏకంగా 104 ,108 కింద 2,200 వాహనాలు తిరుగుతున్నాయి. గతంలో మండలానికి ఒక 104,108 కూడా లేని పరిస్థితి ఉండేది. గత ప్రభుత్వ హయాంలో సరిగ్గా డాక్టర్లు కూడా లేని పరిస్థితి. ఇవాళ అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం. ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ. 4వేల 100 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఏటా రూ.1000 కోట్లు కూడా ఖర్చు చేసేది కాదు. అలాగే ఇప్పుడు ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచాం. గత ప్రభుత్వం రూ.5 లక్షలు కూడా ఇచ్చేది కాదు. జాతీయ స్థాయిలో స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత 61శాతం ఉంటే.. రాష్ట్రంలో 3.3శాతం మాత్రమే స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత ఉంది. వీటినికూడా ఖాళీలు లేకుండా చూసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం" అని సీఎం జగన్ చెప్పారు.ఇంకా ఆయన ఏమన్నారంటే..ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘటనగా నిలిచిపోతుంది. ఎప్పుడూ కూడా లేని విధంగా మార్పులు తీసుకు వస్తూ ముందడుగు వేస్తున్నాం.ఆరోగ్య శ్రీని వినియోగించుకోవడంపై ప్రతీ సందేహాన్ని తీరుస్తూ ఆరోగ్య శ్రీకార్డులు ఇస్తూ ఈ కార్యక్రమం కొనసాగుతుంది. సంవత్సరానికి రూ.5 లక్షల ఆదాయం వస్తున్న కుటుంబాలను కూడా ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకు వచ్చాం. 1059 చికిత్సలకు మాత్రమే గతంలో ఆరోగ్య శ్రీ వర్తించేంది. ఇప్పుడు ఆ సంఖ్యను 3,257 చికిత్సలకు పెంచాం. పేదవాళ్లు అప్పులు పాలు కాకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం.హైదరాబాద్‌లో 85, బెంగుళూరులో 35, చెన్నైలో 16 ఆస్పత్రుల్లో 716 ప్రొసీజర్లకు ఆరోగ్య శ్రీని వర్తింపు చేశాం. చికిత్సల సంఖ్యను పెంచడం, ఆరోగ్య శ్రీ సేవలను ఏడాదికి రూ.5 లక్షల ఆదాయం వరకూ ఉన్నవారికి వర్తింపు చేయడం, అలాగే రూ.25 లక్షల వరకూ ఆరోగ్యశ్రీని వర్తింపు చేయడం ఇవన్నీ కీలక మార్పులు. చికిత్స తీసుకున్న తర్వాత విశ్రాంతి తీసుకునేవారికి నెలకు రూ.5వేల చొప్పున ఆరోగ్య ఆసరా ఇచ్చాం. ఆరోగ్య ఆసరా కింద 25,27,870 మందికి రూ.1,310 కోట్లు చెల్లించాం. ఆరోగ్య శ్రీ కింద ఈ ప్రభుత్వంలో 53,02,816 మంది చికిత్స తీసుకున్నారు. పెద్ద ఖర్చుతో కూడిన ప్రొసీజర్లను ఉచితంగా చికిత్సలు అందించాం. క్యాన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులకు ఎలాంటి పరిమితులు లేకుండా ఈ నాలుగున్నరేళ్ల కాలంలో రూ.1,897 కోట్లు ఖర్చు చేశాం. ఎప్పుడూ చూడని విధంగా 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించాం. జాతీయస్థాయిలో నర్సుల కొరత 27 శాతం అయితే, మన రాష్ట్రంలో సున్నా. జాతీయ స్థాయిలో ల్యాబ్ టెక్నీషియన్ల కొరత 33 శాతం అయితే మన రాష్ట్రంలో వీరి కొరత సున్నా స్థాయికి తీసుకు వచ్చాం. నూటికి నూరుశాతం భర్తీచేశాం. గతంలో ప్రభుత్వాసుపత్రుల్లోకి వెళ్తే మందులు లేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారాయన. అలాంటి పరిస్థితులను మారుస్తూ ప్రభుత్వం పంపిణీ చేసే ప్రతి మందుకూడా డబ్ల్యూహెచ్ఓ, జీఎంపీ ప్రమాణాలు మాత్రమే




ఉండేట్టుగా అడుగులు వేశామన్నారాయన.ప్రజలకు 562 రకాల మందులు అందుబాటులోకి తీసుకు వచ్చాం. ప్రివెంటివ్ కేర్‌ను విప్లవాత్మకంగా తీసుకురావడం జరిగింది. ప్రివెంటివ్ కేర్‌లో భాగంగా 10,032 విలేజ్ క్లినిక్స్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. 24 గంటల సేవలు ఇందులో అందుబాటులో ఉంటాయి. ఎప్పుడూ జరగని విధంగా అడుగులు పడ్డాయి. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను కూడా తీసుకు రావడం జరిగింది. మండలానికి నలుగురు డాక్టర్లను తీసుకురావడం జరిగింది. ఇద్దరు పీహెచ్‌సీల్లో ఉంటే, మరో ఇద్దరు ఫ్యామిలీ డాక్టర్ సేవలకు వెళ్తున్నారు. విలేజ్ క్లినిక్స్‌తో వీరు అనుసంధానం అయ్యారు. అన్ని ప్రభుత్వాసుపత్రుల్లోనూ నాడు - నేడు కింద కార్యక్రమాలు చేపట్టాం. అని అన్నారాయన.ఆరోగ్యశ్రీ కోసం వివరంగా చెప్పే కార్యక్రమాన్ని ఇవాళ మనం ప్రారంభిస్తున్నాం. ఇందుకోసం రేపటినుంచి నియోజకవర్గంలో 5 గ్రామాల్లో ఆరోగ్య శ్రీ కార్డులు, అలాగే ఆరోగ్య శ్రీపై ప్రచారం కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాం. దీని తర్వాత ప్రతి ఇంటికీ ఆరోగ్య శ్రీ కార్డును ఇవ్వడమే కాకుండా, ఇచ్చిన తర్వాత ఆరోగ్య శ్రీ కింద సేవలు ఎలా పొందాలన్నదానిపై వివరాలు చెప్పాలి. కనీసం ఒకరి ఫోన్లోనైనా ఆరోగ్య శ్రీయాప్‌ను డౌన్లో చేయించి, రిజిస్ట్రేషన్ చేయించాలి. దీని తర్వాత ప్రతివారం మండలానికి నాలుగు గ్రామాలు చొప్పున కార్డుల పంపిణీ, ప్రచారం కార్యక్రమం జరుగుతుంది. ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు, ఆశావర్కర్లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వానికి మద్దతు తెలిపేవాళ్లు, ఈ కార్యక్రమంలో పాల్గొనాలనేకునేవాళ్లుకూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. ఎలాగూ ఈకార్యక్రమం జరుగుతుంది కాబట్టి, మహిళా పోలీసులుకూడా ఇందులో పాల్గొని దిశ యాప్‌ను కూడా డౌన్లోడ్ చేయాలి. ప్రతి ఇంట్లో మహిళల ఫోన్లో ఆరోగ్యశ్రీ, దిశ యాప్‌లు ఉండాలి. ఈ రెండూ కచ్చితంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.గతంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేశాం. ఆరోగ్య సురక్ష కార్యక్రమ గుర్తించిన రోగులకు సంబంధించి వారిని డేటా బేస్‌లోకి తీసుకు వచ్చి, వారికి సరిగ్గా చేయూత నిస్తున్నారా? లేదా? అని చూడాలి. డాక్టర్ రిఫరెల్, అంతేకాక వారికి కావాల్సిన మందులు అందుతున్నాయా? లేవా? అనే దానిపై సమీక్ష చేయాలి. ఉచితంగా మందులు కూడా డోర్‌డెలివరీ చేస్తున్నాం. జనవరి -1 నుంచి కూడా వారికి ఉచితంగా డోర్‌డెలివరీ ద్వారా అందుతాయి. ఆరోగ్య సిబ్బంది నుంచి ఇండెంట్ పంపితే వెంటనే సెంట్రల్ డ్రగ్ స్టోరీ నుంచి వారికి మందులు పోస్టల్ సర్వీసుద్వారా విలేజ్ క్లినిక్‌కు అందుతాయి. అక్కడనుంచి ఆరోగ్య సిబ్బంది వారికి మందులను అందిస్తారు. రిఫరెల్ కేసులకు సంబంధించి ప్రయాణ ఖర్చుల కింద రూ.300లను ప్రభుత్వమే అందిస్తుంది. ఇవన్నీకూడా జగనన్న ఆరోగ్య సురక్ష-2లో భాగంగా చేపడతారు. జనవరి 1 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ప్రతి మండలంలోనూ ప్రతి వారం ఒక గ్రామంలో హెల్త్ క్యాంపు జరుగుతుంది. ఈ పద్ధతిలో ప్రతి గ్రామంలో కూడా ప్రతి 6 నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపు రిపీట్ అవుతుంది. ప్రతివారం మంగళవారం, శుక్రవారం ఈ క్యాంపులు జరుగుతాయి. అలాగే అర్బన్ ప్రాంతాల్లో ప్రతి బుధవారం జరుగుతాయి:ఆరోగ్య సురక్ష ఫేజ్-1ను రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాం. దాదాపుగా 60.27 లక్షల మంది సేవలు పొందారు. 2.4 లక్షల మందికి బీపీ లక్షణాలు కనిపిస్తే వారికి తిరిగి నిర్ధారణ చేశాం:1.48 లక్షల మందికి సుగర్ ఉన్నట్టుగా కనిపిస్తే, నిర్ధారణ పరీక్షలు చేశాం. వీరికి మందులు కూడా ఇచ్చాం. నిర్ధారణ పరీక్షలు జనవరి 1 నాటికి పూర్తవుతాయి. ఇదికూడా చాలా ముఖ్యమైన కార్యక్రమం.ఆరోగ్య శ్రీని ఎలా వినియోగించుకోవాలన్నదానిపై 6 నిమిషాల వీడియో కూడా మీ అందరి ఫోన్లకు పంపిస్తున్నాం. దీన్ని కుటుంబాలన్నింటికీ చూపించండి. వారిఫోన్లలో కూడా వీడియోను ఉ ంచండి అని సీఎం జగన్ ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖకు, అధికారులకు సూచించారు.

# ఐటీని పంపుతాననుకున్నావా.

## .ప్రధాని సరదా వ్యాఖ్యలు



వారణాసి: డిసెంబర్ 18 (తరణం బ్యూరో)సొంత నియోజకవర్గం వారణాసి పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ దివ్యాంగులైన వ్యాపారవేత్తలతో కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌ల వల్ల వారు చేస్తున్న వ్యాపారాలకు ఎలాంటి ప్రయోజనం కలుగుతోందో అడిగి తెలుసుకున్నారుదివ్యాంగ వ్యాపారవేత్తలతో సంభాషణలో భాగంగా అందులో ఒకరిని మోదీ పలకరించారు. ఏం వ్యాపారం చేస్తున్నావని మోదీ ప్రశ్నించారు. తాను స్టేషనరీ వ్యాపారం చేస్తున్నానని, కేంద్ర ప్రభుత్వ పెన్షన్ స్కీమ్ తనకు, తన ఫ్యామిలీకి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందని ఆ దివ్యాంగుడు బదులిచ్చాడు. ఆదాయం ఎంత వస్తోందని మోదీ అడగ్గా చెప్పేందుకు అతడు కాసేపు ఆలోచించాడు. దీంతో ఇన్‌కమ్‌ట్యాక్స్(ఐటీ) వాళ్లను పంపుతాననుకుంటున్నావా అతనితో అని మోదీ చమత్కరించారు. ప్రధాని తన పర్యటనలో భాగంగా ఆయుష్మాన్‌భారత్ యోజన, ఉజ్వల్ యోజన, పీఎం స్వనిధి యోజన, ముద్రయోజన తదితర పథకాల లబ్ధిదారులతో ముచ్చటించారు. కాశీ తమిళ్ సంగమం 2.0ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉ త్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సీఎంల ఎంపిక.

## .మహారాష్ట్ర నేతల్లో ఆందోళన!



నాగ్‌పూర్ : డిసెంబర్ 18 (తరణం బ్యూరో)ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మూడు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్రాల్లో సీఎంలుగా కొత్త వారిని బీజేపీ హై కమాండ్ ఎంపిక చేసి అందరినీ ఆశ్చర్య పరిచింది.ఎవరూ ఊహించని కొత్త ముఖాలను సీఎంలను చేసింది. ఇదే ప్రస్తుతం మహారాష్ట్ర బీజేపీ నేతలను కలవర పరుస్తోందని ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాది లోక్‌సభకు సాధారణ ఎన్నికలు పూర్తవగానే మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయం సాధిస్తే సీఎం ఎవరన్న ప్రశ్న అక్కడి నేతల్లో ఉ త్పన్నమవుతోంది. మూడు రాష్ట్రాల్లో పాపులర్ ముఖాలను పక్కనబెట్టి ఎవరికీ తెలియని కొత్త ముఖాలను హై కమాండ్ తెరమీదికి తీసుకురావడంపై మహారాష్ట్ర కాషాయ నేతల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాల సైడ్‌లైన్స్‌లో బీజేపీ నేతలు ఇదే విషయమై జోరుగా చర్చిస్తున్నారట. బీజేపీ గెలిస్తే సీఎం ఎవరవుతారు? బీజేపీ మిత్రపక్షాలు కలిసి విజయం సాధిస్తే సీఎం ఎవరు? అనే అంశాలపై నేతలు తీవ్రంగా చర్చిస్తున్నట్లు సమాచారం

# కరాచీ ఆస్పత్రిలో దావూద్ ఇబ్రహీం..

## . విష ప్రయోగం అనుమానాలు

కరాచీ: డిసెంబర్ 18 (తరణం బ్యూరో) పరారీలో ఉన్న అండర్‌వరల్డ్ డాన్, ముంబయి బాంబు పేలుళ్ల సూత్రధారి దావూద్ ఇబ్రహీం తీవ్ర అనారోగ్యంతో కరాచీ లోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం.అతడిపై విషప్రయోగం జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. భారీ భద్రత నడుమ అతడికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. రెండు రోజుల క్రితమే అతడిని ఆస్పత్రిలో చేర్చారట.మీడియా కథనాల ప్రకారం.. కరాచీలోని ఓ ఆస్పత్రిలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి కేవలం దావూద్ ఒక్కడినే ఉ ంచి చికిత్స అందిస్తున్నారు. కేవలం వైద్యులు, కుటుంబ సభ్యులను మాత్రమే ఆ అంతస్తుకు అనుమతిస్తున్నారు. అయితే, ఈ వార్తలపై ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేదు. వీటిపై దావూద్ సమీప బంధువుల నుంచి సమాచారం సేకరించేందుకు ముంబయి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.మరోవైపు, పాకిస్థాన్ (%ఖుఎఆర్ఖుఅ%)లో ఆదివారం రాత్రి నుంచే ఇంటర్నెట్ సేవలకు తీవ్ర అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది. యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వెబ్‌సైట్లు కూడా డౌన్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా కరాచీ, లాహోర్, రావల్పిండి వంటి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయినట్లు పాక్‌లోని కొన్ని మీడియా కథనాలు వెల్లడించాయి.1993లో ముంబయిలో జరిగిన భీకర పేలుళ్ల తర్వాత దావూద్ ఇబ్రహీం పాకిస్థాన్‌కు పారిపోయాడు. అయితే, అతడు తమ దేశంలోనే



ఉన్నట్లు పాక్ ఇంతవరకూ అంగీకరించలేదు. కానీ, దావూద్ కరాచీలోనే ఉన్నాడని అతడి సోదరి హసీనా పార్కర్ కుమారుడు అలీషా పార్కర్ చెప్పినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఈ ఏడాది జనవరిలో దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. అంతేగాక, దావూద్ ముఠా కరాచీ ఎయిర్‌పోర్టును నియంత్రిస్తున్నట్లు ఎన్ఐఏ వెల్లడించింది. దావూద్ రెండో పెళ్లి కూడా చేసుకున్నట్లు సదరు ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఇప్పటికే దావూద్‌ను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించిన విషయం తెలిసిందే. 2018లో ఐరాస విడుదల చేసిన అంతర్జాతీయ ఉగ్ర సంస్థలు, ఉగ్రవాదుల జాబితాలో దావూద్ పేరు కరాచీ అడ్రసుతో ఉంది

# యువగళం 226 రోజులు..

## పాదయాత్రలో లోకేశ్‌తో కలిసి నడిచిన నారా భువనేశ్వరి, వసుంధర

విశాఖపట్నం: డిసెంబర్ 18 (తరణం బ్యూరో)తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 226వ రోజు ఉత్సాహంగా సాగుతోంది. విశాఖ క్యాంప్ సైట్ నుంచి ఇవాళ పాదయాత్రను ప్రారంభించారులోకేశ్ వెంట తల్లి భువనేశ్వరి అత్త వసుంధర . ఇతర కుటుంబసభ్యులు కలిసి నడిచారు. గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలో పాదయాత్ర



సాగనుంది.మధ్యాహ్నం అగ్రిగోల్డ్ బాధితులు, మీ సేవా నిర్వాహకులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించనున్నారు.కూర్మన్నపాలెం జంక్షన్ వద్ద సాయంత్రం స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ సమితి ప్రతినిధులతో భేటీ అవుతారు. ఇవాళ్టితో యువగళం పాదయాత్ర ముగియనుంది. విశాఖ శివాజీనగర్‌లో పాదయాత్ర ముగింపు సందర్భంగా పైలాన్‌ను లోకేశ్ ఆవిష్కరిస్తారు. ఈ ఏడాది జనవరి 27న ప్రారంభమైన పాదయాత్ర.. 97 నియోజకవర్గాల్లో సాగింది. ఎల్లుండి విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లిలో యువగళం విజయోత్సవ సభను తెదేపా భారీ ఎత్తున నిర్వహించనుంది.

19.12._Thur-Tharanam 1-8.qxd 12/18/2023 7:22 PM Page 2



# రిమ్స్ పోలీస్ స్టేషన్ తనిఖి

## డి.ఎస్. పి. ఎండి షరీఫ్



కడప డిసెంబర్ 18 (క్రైమ్ రిపోర్టర్)నగరం రిమ్స్ పోలీస్ స్టేషన్ ను కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ ఆదివారం వార్షిక తనిఖీ నిర్వహించారు. పరిసరాలు పరిశీలించారు. ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని రిమ్స్ పి.ఎస్ సి.ఐ కె. రామచంద్ర కు సూచించారు.అనంతరం రికార్డులను పరిశీలించారు దొంగతనాలు అరికట్టేందుకు గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహనకల్పించాలని సూచించారు. 'దిశ' రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని, వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో 21 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు.

## అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.



మదనపల్లె డిసెంబర్ 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు 21 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి వెల్లడించారు. ఆదివారం క్యాటరాక్ట్ సర్జరీలు విజయ వంతంగా పూర్తి చేసుకొన్న వారికి వైద్యులు తగిన సలహాలు, సూచనలు అందించి వారిని వారి ఇళ్ల కు పంపడం జరిగింది. అలాగే వారికి అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ పేదలకు కంటి చూపు సమస్య కాకుండా వారికి కంటి వెలుగు అందించడమే లక్ష్యం గా కంటిలో శుక్లం వున్న వారిని గుర్తించి వారికి లయన్స్ కంటి ఆసుపత్రి లో ఉచితంగా క్యాటరాక్ట్ సర్జరీలు చేయడం జరుగుతోందని తెలిపారు. నిపుణులు లైన కంటి వైద్యులు ద్వారా ఎంతో మంది కి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందని తద్వారా వారి కుటుంబాల్లో కంటి వెలుగులు వచ్చా యన్నారు. ఏడాది పొడవున ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొన సాగిస్తున్నామని చెప్పారు. అందత్వ నివారణ కోసమే తమ వంతు ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎం జె ఎఫ్ మరియు పిఆర్ఓలయన్ గౌతమ్ రెడ్డి, జీఎస్టీ సభ్యులు లయన్ మహేష్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్లే ఈశ్వరయ నాయుడు అనే రైతు మృతి...



నెల్లూరు డిసెంబర్ 18(తరణం బ్యూరో )విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి రైతు మృతి చెందిన సంఘటన సైదాపురం మండలంలో చోటుచేసుకుంది. సైదాపురం సమీపంలో ఉన్న మొలకలపూండ్ల గ్రామానికి చెందిన అడుసుమల్లి ఈశ్వరయ్య నాయుడు పొలంలో పనులుచేసుకుంటుండగా..పడిపోయిన విద్యుత్ స్థంభం తీగలు తగిలి మృతి చెందాడు. సైదాపురం మండలంలోని మొలకలపూండ్ల గ్రామానికి చెందిన అడుసుమల్లి ఈశ్వరయ్య నాయుడు కుటుంబం వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తోంది.. తనకున్న పొలంలో పంట వేసేందుకు దుక్కి దున్నేందుకు సిద్ధమయ్యాడు. ఇటీవల కురిసిన వర్షాలకు పొలంలో విద్యుత్ స్తంభం పడిపోయింది. వర్షాలు తగ్గినా స్థంభం పనులు పూర్తికాలేదు.. ఈ నేపధ్యంలో ఈశ్వరయ్య నాయుడు పొలంలో నారుమడులు వేసేందుకు ట్రాక్టర్ తో పనులు చేపట్టాడు.. వేలాడుతున్న విద్యుత్ తీగలు అడ్డంగా ఉన్నాయని తీసే ప్రయత్నంలో విద్యుత్ షాక్ గురయ్యాడు..దీంతో ఈశ్వరయ్యనాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనాస్థలికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు.కేసు మోదు చేసి దర్యాప్తు చేసినట్టు ఎస్ఐ చలా వాసు తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహావిష్కరణ.

## ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, ఎమ్మెల్యేలు.



మదనపల్లె డిసెంబర్ 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం, బసినకొండ పంచాయతీ, పుంగనూరు రోడ్డు వై జంక్షన్ నందు బలిజ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ దేవరాయలు కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కైవారం పీఠం ధర్మకర్త ఎం.ఎస్.జయరామయ్య,మదనపల్లె ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లె శ్రీనివాసులు, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, మాజీ టిటిడి పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, వైదేహి హాస్పిటల్ చైర్మన్ డీకే తేజస్వినిలు హాజరైయ్యారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా శ్రీకృష్ణ దేవరాయలు సర్కిల్ కు రిబ్బన్ కట్ చేశారు. అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించి, నిలువెత్తు పూలమాలలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయులు గొప్ప పరిపాలన దక్షుడన్నారు. ఆయన పాలనా కాలం దక్షిణ భారతదేశం ఓ వెలువ వెలిగిందన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం ఆయన అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. మదనపల్లి బలిజ జెఏసి నాయకులు కోరిక మేరకు రెండు చోట్ల శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మదనపల్లి డివిజన్ పరిధిలో ఎక్కడైనా శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాలు ఏర్పాటు చేయాలనుకుంటే తమవంతు సహకారం అందిస్తామన్నారు. అనంతరం కైవారం పీఠం ధర్మకర్త ఎం.ఎస్. జయరామయ్య శ్రీకృష్ణదేవరాయల పాలనను స్వర్ణయుగం అని అభివర్ణించారు. దక్షిణ భారతదేశంలో ఎన్నో ఆలయాలు నిర్మించి వాటి అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయులు స్వయానా కవి అన్నారు. దేశ భాషల యందు తెలుగు లెస్స అని కీర్తించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువ కాపు నాడు రాష్ట్ర నాయకులు మిద్దింటి కిషోర్, మిద్దింటి శంకర్ నారాయణ, మదనపల్లి బలిజ జేఏసీ నాయకులు వై.యస్.మునిరత్నం, కత్తి రాజు, నాగరాజ, ఆంజనేయ ప్రసాద్, బీవీ రమణ, ఆకుల కృష్ణమూర్తి, చంద్రశేఖర్, అందే శివప్రసాద్, ప్రసాద్, జయరాం, భాస్కర్, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, జంగాల శివరాం రాయల్ లు పాల్గొన్నారు.

# సిర్డ్స్, ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 27 లక్షల స్కాలర్షిప్స్ పంపిణీ.

## ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో ఎం.ఎస్.మురళి.



మదనపల్లె డిసెంబర్ 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :విద్యార్థులు తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో ఎం.ఎస్.మురళి పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లె పట్టణం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు సోషియల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ,సిర్డ్స్ (యూఎస్ ), ధాత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు రూ.27,22,500 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో ఎం.ఎస్.మురళితోపాటు వెండి, బుల్లి తెర నటుడు నందకిషోర్, మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, సినీ డైరెక్టర్ డాక్టర్ కరుణాకర్ ఆరమడక, సిరికల్చర్ డైరెక్టర్ డాక్టర్ దీపా, ప్రజాకవి పోతపోలు రెడ్డెప్ప తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎక్కడో విదేశాల్లో ఉంటూ తాము సంపాదించిన దానిలో కొంత పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న కొండవీటి విజయలక్ష్మికి, ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్న సిర్డ్స్, ధాత్రి ఫౌండేషన్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు.ప్రతి ఏడాది లక్షలాది రూపాయలు పేద విద్యార్థుల కోసం ఖర్చు చేయడం శుభ పరిణామమన్నారు. స్కాలర్ షిప్స్ పొందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వృధా కానివ్వకుండా అద్భుత ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ సిర్డ్స్, ధాత్రి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని కితాబునిచ్చారు. తమతోపాటు సమాజం బాగుండాలనే వారి సంకల్పం ఎంతో గొప్పదని కొనియాడారు. ఇంతటి బృహత్కర కార్యక్రమానికి తాను హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. సిర్డ్స్ సంస్థ ఆర్గనైజర్ హేమశేఖర్, ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతిలు మాట్లాడుతూ సొంత లాభం కొంత మానుకొని, పొరుగువారికి తోడుపడవోయ్ అనే సూక్తిని ఆదర్శంగా తీసుకొని నిస్వార్థమైన సేవలు చేస్తున్నామన్నారు. ఇందుకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో భాగంగా అతిథులకు మరియు ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకులు స్వాతి చక్రపాణిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొంతమందికే చదువు అనే మనుధర్మ సిద్ధాంతాన్ని బిజెపి అమలు చేస్తోంది

-మెడికల్ సీట్ల భర్తీలో రిజర్వేషన్లు పాటించడం లేదు.
-మేధావులకు కేంద్రాలుగా ఉండాల్సిన విశ్వవిద్యాలయాలు రాజకీయ కేంద్రాలుగా మార్చారు.
-కేరళ వామపక్ష ప్రభుత్వం 94 శాతం అక్షరాస్యత సాధించింది.
-రాజ్యాంగం ఆర్టికల్ 51- ఏ (హెచ్ ) శాస్త్రీయ విద్య బిజెపి లేకుండా చేస్తుంది.
-కొఠారి కమిషన్ కేంద్ర బడ్జెట్లో 30% నిధులు విద్యారంగానికి కేటాయించమని చెప్పింది.
-ఏడాదికి మోడీ 2 కోట్లు, జగన్ 2 లక్షలు ఉద్యోగాలు ఎన్నికల హామీ ఇచ్చి మాట తప్పారు.
-విద్యార్థుల్లో నిజాయితీ, నిబద్ధత, సామర్థ్యం, పెంపొందించాలి.
-ఎస్.ఎఫ్.ఐ. జిల్లా మాజీ కార్యదర్శి జి.చంద్రశేఖర్.



కడప , చిన్న చౌక్ , డిసెంబరు -18-(తరణం విలేఖరి )- డిసెంబర్ 18వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు పోరుమామిళ్ల స్థానిక ఆర్.సి.యం స్కూల్ గ్రౌండ్లో, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) 27వ కడపజిల్లా మహాసభలు మొదటిరోజు ప్రారంభ "విద్యార్థుల బహిరంగ సభ" ఎస్.ఎఫ్.ఐ. జిల్లాఅధ్యక్షులు జి.సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. భారత విద్యార్థిఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) మాజీ జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రాజేంద్ర ప్రసాద్, ఎస్.ఎఫ్.ఐ. ఉపాధ్యక్షులు రాహుల్, ఎం.ఆర్.నాయక్, వినయ్, ఎస్.ఎఫ్.ఐ. సహాయ కార్యదర్శులు వి.రవి, ఎస్.కరిష్మా, జిల్లా కమిటీ సభ్యులు వై.అజయ్ కుమార్, ఎస్.మనోజ్, ఎస్.ఎఫ్.ఐ. మాజీ పోరుమామిళ్ల మండల కార్యదర్శి ఎన్.భైరవ ప్రసాద్ తదితరులు కార్యక్రమాన్నుద్దేశించి మాట్లాడారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) జిల్లా మాజీకార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... నేడు కేంద్రంలో అధికారంలోఉన్న నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం కొంతమందికే చదువుఅనే మనుధర్మ సిద్ధాంతాన్ని అమలుచేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల సీట్లభర్తీలో రిజర్వేషన్లు పాటించడంలేదని ప్రశ్నించారు. విద్యావిధానం కేంద్ర, రాష్ట్ర ఉమ్మడిజాబితాలో ఉన్నదానిని పూర్తిగా మోడీ తొలగించి, కేంద్ర జాబితాలోనే పెట్టుకొని అశాస్త్రీయమైన కాషాయవిద్య బీజాలు విద్యార్థుల్లోకి చొప్పిస్తున్నారని, ఇది దేశ లౌకికవ్యవస్థకు, ఫెడరల్ వ్యవస్థకు తీవ్ర విఘాతమన్నారు. మేధావుల కేంద్రాలుగా ఉండాల్సిన విశ్వవిద్యాలయాలు, రాజకీయ కేంద్రాలుగా మార్చిన ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కిందని ఎద్దేవాచేశారు. కేరళ వామపక్ష ప్రభుత్వం నూటికి 94 శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా దేశంముందు రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఏర్పాటుచేసిన "కొఠారి కమిషన్" కేంద్ర బడ్జెట్లో 30% నిధులు విద్యారంగానికి కేటాయించాలని రికమండేషన్ చేసిందని, రిపోర్టు వచ్చి 30 సంవత్సరాలు గడుస్తున్నా 10 శాతం నిధులుకన్నా అదనంగా ఇచ్చిందిలేదని, కేంద్రంలో పాలన దీర్ఘకాలం సాగించిన ప్రభుత్వాలదే ఈ నేరమన్నారు. ఏడాదికి మోడీ 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తానని 2014 ఎన్నికల ముందు హామీఇచ్చారని, 9 సంవత్సరాలు గడిచినప్పటికి ఉన్నఉద్యోగాలు పోయాయి కానీ, ఒక్క కొత్తఉద్యోగం రాలేదన్నారు. జగన్ 2019 ఎన్నికల ముందు రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల హామీ ఇచ్చారని మాట తప్పారన్నారు. బిజెపి, వైసిపి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఇచ్చిన ఎన్నికలహామీలు నెరవేర్చకుండా మాట తప్పారన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 51- ఏ (హెచ్) లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ శాస్త్రీయ విద్య దేశ భావిభారత పౌరులకు అందించాలని స్పష్టంగా లిఖితపూర్వక రాజ్యాంగంలో చేర్చారని, దానికి భిన్నంగా జ్యోతిష్యం, హస్త సాముద్రికం, చిలకజోష్యం, రేఖాశాస్త్రాలు, వాస్తుశాస్త్రాలు, వేద గణితాలు లాంటి మూఢనమ్మకాల విద్యను ప్రవేశపెట్టి బోధించే పాలకులు నేడు కేంద్రంలో వచ్చికూర్చొని పరిపాలన సాగిస్తున్నారని వారు విద్యార్థులు గుర్తుచేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) విద్యార్థుల్లో నిజాయితీ, నిబద్ధత, సామర్థ్యం, పెంపొందించేందుకు కృషిచేస్తోందని వారు తెలిపారు. బిజెపి పాలనలో దేశంలోని యూనివర్సిటీలను అగ్రకులాల అగ్రహారాలుగా మార్చి వేస్తున్నారని, ఇలాంటి ప్రభుత్వాన్ని దించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. 90 శాతం కళాశాలలలో నాణ్యతలేని విద్యతో, నిరుద్యోగులను ఉత్పత్తిచేసే కేంద్రాలుగా మారాయని అన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాలలో 11 వేల అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించకుండా యూనివర్సిటీలను సంక్షోభంలోకి ఉద్దేశపూర్వకంగానే నెట్టుతున్నాయన్నారు. కార్పొరేట్ విద్యను, విదేశీ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తున్నారని వారు తెలిపారు. విద్య వ్యాపారంగా దోపిడీకి కేంద్రాలుగా మార్చిన ఘనత నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. విద్యార్థి ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నారని, సైన్సు, హెల్త్ రంగాల్లో ఇస్తున్న 92 అవార్డులు రద్దుచేశారని వారు విమర్శించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 27వ జిల్లా మహాసభలకు ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి.చాంద్ బాషా, వ్యవసాయ కార్మికసంఘం మాజీ జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశు సంఘీభావం మద్దతు తెలియజేశారు.

# టీడీపీ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉండండి..

### బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీపై ప్రజలతో చర్చించండి..
### మాజీ మంత్రి నారాయణ



నెల్లూరు డిసెంబర్18(తరణం బ్యూరో )నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి నారాయణ 49,50,51,52,53,54 డివిజన్ స్థాయి ముఖ్యనేతలతో సోమవారం సమావేశం నిర్వహించారు. నెల్లూరు పార్లమెంట్ జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర టీడీపీ ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి ఆయన బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమ పురోగతిపై చర్చించారు. పలు కీలక అంశాలతో టీడీపీ శ్రేణులకు నారాయణ దిశానిర్దేశం చేశారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా... సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నిత్యం ప్రజల్లో ఉంటూ టీడీపీ పథకాల గురించి చర్చిస్తుండాలన్నారు. ప్రధానం క్షేత్రస్థాయిలో టీడీపీ శ్రేణులు తిరుగుతూ టీడీపీ ప్రభుత్వం గతంలో చేపట్టిన పథకాల లబ్ధిపై ఆరా తీరాలని సూచించారు. ఇంకా పలు అంశాలపై ఆయన టీడీపీ శ్రేణులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ...రాష్ట్రాభివృద్ధి విజన్ ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం మేరకు టీడీపీ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉండాలన్నారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం గురించి చర్చించి, ఓటర్ల వెరిఫికేషన్‌లో భాగంగా దొంగ ఓట్లను వెలికితీయాలని సూచించారు. 2024లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని తెలియజేశారు. అనంతరం నెల్లూరు పార్లమెంట్ జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ టీడీపీ శ్రేణులకు ఎల్లవేళలా పార్టీ అండగా

ఉంటుందన్నారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకుని చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా, పొంగూరు నారాయణను మంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అజీజ్ ఘంటాపథంగా చెప్పారు.తదనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ టీడీపీ శ్రేణులంతా కలిసి పని చేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. టీడీపీ శ్రేణులకు మాజీ మంత్రి నారాయణ అండదండ ఎల్లవేళలా ఉంటుందని, ఏ అవసరం వచ్చిన నేరుగా సంప్రదించాలని సూచించారు. యువనేత నారా లోకేష్ నేతృత్వంలో విజయనగరంలో జరిగే యువగళంపాద్రయాత్ర ముగింపు సభకు నెల్లూరు నుంచి భారీగా టీడీపీ శ్రేణులు తరలివెళ్లేందుకు సన్నద్ధమవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, టీడీపీ డివిజన్ స్థాయి నేతలు, ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం కోరిక...

### స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సంస్థ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ..
### మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర్లు



నెల్లూరు డిసెంబర్ 18(తరణం బ్యూరో )ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోరిక అని స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని షాదీమంజిల్ లో జరిగిన కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.పేదవాడి ఆరోగ్య శ్రీ కార్డు 5లక్షలనుండి 25లక్షలవరకు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.ఈ మేరకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంనుండి సీఎం జగన్ వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గూడూరు పట్టణంలోని షాదీమంజిల్ లో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫెరెన్స్ లో స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,కమిషనర్ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొని వీక్షించారు.అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ....అందరూ ఆరోగ్యంగా ఉండాలని,వారి కాళ్ళపై నిలబడాలన్నదే సీఎం జగన్మోహన్ రెడ్డి కోరిక అని తెలిపారు.5లక్షలనుండి 25లక్షలకు ఆరోగ్య శ్రీ కార్డుల పరిమితిని పెంచారని,ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ఆయన దృష్టి పెట్టారన్నారు.వచ్చేనెల ఒకటో తేదీనుండి పించన్ ను మూడువేల రూపాయల వంతున అందచేస్తారని పేర్కొన్నారు.ఒకప్పుడు పించను కోసం క్యూలో నిలిబడాల్సిన పరిస్థితి ఉ ఒడేదని గుర్తుచేశారు.ప్రస్తుతం ఇంటివద్దకే పించన్లు ఇస్తున్నారన్నారు. వాలంటీరు,సచివాలయ వ్యవస్ద ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని,సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.పేదలకు సేవ చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆమె వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సురేష్ రెడ్డి,గోపాల్ యాదవ్,జమళ్ళ వాసు,సాయి, ఇమ్రాన్, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరం ఆరవ వార్షికోత్సవంలో పాల్గొన్న టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి



రాజంపేట. డిసెంబర్. 18 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణ సమీపంలోని కూచువారిపల్లి నందు శ్రీ షిరిడి సాయిబాబా మందిరము 6వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు) ఆయనకు శ్రీ షిరిడి సాయి బాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు 6వ వార్షికోత్సవానికి కార్యక్రమానికి విచ్చేసిన మేడా విజయ శేఖర్ రెడ్డి కి ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఆయనను ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువతో సన్మానించి పూలమాలవేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఆరో వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత గంటా నరహరిలు కూడా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు హాజరు కావడం జరిగింది. శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ముగ్గురు నేతలు చమర్తి జగన్ మోహన్ రాజు, మేడా విజయ శేఖర్ రెడ్డి, గంటా నరహరి లు కలుసుకోని కొంచెంసేపు ముచ్చటించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు వెంకటయ్య నాయుడు, గోనుగుంట్ల మల్లికార్జున్ నాయుడు, నరసింహ నాయుడు, పార్థసారథి నాయుడు, రాము యాదవ్, చినేపల్లి హరీష్ కుమార్, అల్లి, సాతపల్లి వెంకీ, చుక్క వెంకటేశ్వర్లు, మండేం నాగరాజు, ఎల్లంరాజుపల్లి శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ దీవెనలతో బ్రహ్మంగారి మఠం మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తా ....

### - పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 18(తరణం విలేఖరి) : మీ దీవెనలతో బ్రహ్మంగారి మఠం మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని టీటీడీ మాజీ చైర్మన్, మైదుకూరు తెదేపా ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని గొడ్లవీడు పంచాయతీలోని గొడ్లవీడు, చౌదరివారి పల్లె పంచాయతీలోని నరసింహాపురం తదితర గ్రామాల్లో జరిగిన బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని తెదేపా మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రానున్నది తెదేపా ప్రభుత్వమేనని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. అనంతరం పుట్టా సుధాకర్ యాదవ్ గుండాపురం చర్చికి ఒక లక్ష రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మిల్లు శ్రీను, క్లస్టర్ ఇంచార్జి వివేకానంద రెడ్డి, మాజీ సర్పంచ్ లు జయరామిరెడ్డి, చెవుల వెంకటేశ్వర్లు, మల్లెపల్లె సర్పంచ్ భర్త చిలమల నారాయణ తో సహ తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు అందించడంలో బలిజ సేవాసమితి ముందు వుంటుంది.

### బలిజ సేవాసమితి అధ్యక్షులు బీపీఎల్ విజయ్ కుమార్.
### బలిజ సేవా సమితి ఆవిర్భవించి 30 వసంతాలు.



మదనపల్లె డిసెంబర్ 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :బలిజల అభ్యున్నతికి పని చేస్తూనే, కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తూ మదనపల్లె బలిజ సేవాసమితి ముందుకు వెళ్తందని బలిజ సేవా సమితి అధ్యక్షులు బీపీఎల్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం బలిజ సేవాసమితి 30 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణదేవరాయల సర్కిల్ (మల్లికార్జున సర్కిల్) లో కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ఐదేళ్లు పూర్తి చేసుకొన్న సందర్భంగా పూజలు, వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ బలిజ సేవాసమితి ని అభివృద్ధి చేయడంతో పాటు కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచామన్నారు. శ్రీ కృష్ణదేవరాయల విగ్రహ ఆవిష్కరణ అనంతరం బలిజ కులస్తుల కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషాల సహాయ సహకారాలతో మండపాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అడిగిన వెంటనే మండపానికి స్థలం మంజూరు చేయించిన ఘనత పెద్దిరెడ్డి కుటుంబానికే దక్కుతుందని కొనియాడారు. బలిజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా సంఘం పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి మాట్లాడుతూ బలిజ సేవాసమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు విజయలక్ష్మీ భాస్కర్, పగడాల సూర్య నారాయణ, రాజభవన్ రాజా, జంగాల శివరాం, శ్రీరామరామాంజనేయులు, స్టోర్ మోహన, సూపర్ మార్కెట్ శ్రీనివాసులు, పూల నాగరాజ, బోర్ వెల్ సుధా లు పాల్గొన్నారు.

# గంటా నరహరి దాతృత్వంతో ఆర్థిక సహాయం



సిద్ధవటం డిసెంబర్ 18((పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలంలోని మాధవరం1,2,3 వార్డులు గ్రామపంచాయతీ నివాసి చేనేత కార్మికుడు బొడిచెర్ల చంద్రశేఖర్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు స్కూటర్ నుండి క్రింద పడి కాలు విరిగి శస్త్రచికిత్స కొరకు కడపలోని యంయం ఆసుపత్రి నందు జాయిన్ అయిన అతన్ని గంటా నరహరి ఆదేశాల మేరకు రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంద్లూరి నాగమునిరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందచేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో మునగపాటి రఘు, కొండవీటి సింహం,బోడిచెర్ల వెంకటేష్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ వైసీపీ నేతల పనే

### అధికారులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించిన..
### ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి..
### పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్



నెల్లూరు డిసెంబర్ 18(తరణం బ్యూరో )నెల్లూరు జిల్లాలో అక్రమ మైనింగ్ జోరుగాసాగుతోందని,టీవీలు,పత్రికల్లో వార్తలు వస్తున్నా జిల్లా అధికారులు ఎందుకు స్పందించడం లేదని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తదితరులు జాయింట్ కలెక్టర్ ను ప్రశ్నించారు.నెల్లూరులోని కలెక్టరేట్ లో వారు జాయింట్ కలెక్టర్ ని కలిసి ఫొటోలు వంటివాటిని చూపించారు.సమాధానం చెప్పేవరకు కదిలేది లేదంటూ స్పందన కార్యక్రమంలో వారు భీష్మించుకుని కూర్చొన్నారు.నెల్లూరులోని కలెక్టరేట్ లో జరిగిన స్పందన కార్యక్రమానికి గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పోలంరెడ్డి దినేష్ రెడ్డి తదితరులు కలిసి హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ ను కలిసి జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై స్పందించాలని కోరారు. ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. అక్రమ మైనింగ్ కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను వారు జెసికి చూపించారు. అనంతరం అక్కడే భీష్మించుకుని కూర్చొన్నారు. మైనింగ్ అధికారి వచ్చి సమాధానం చెప్పే వరకు ఇక్కడినుండి కదిలేది లేదంటూ నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మరికొందరు మాట్లాడుతూ...జిల్లాలో యదేచ్ఛగా అక్రమ మైనింగ్ జరుగుతోందని పత్రికలు, టీవీల్లో వార్తలు వస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడంలేదన్నారు. ఈ ప్రభుత్వం మరో రెండు నెలలు మాత్రమే ఉంటుందని, అధికారులు భయపడాల్సిన అవసరం లేదని, ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. మైనింగ్ మాఫియా పేలుళ్ళకు పాల్పడుతోందని,ఆ సమయంలో ప్రాణాలు పోతే ఎవరు బాద్యులని వారు వివరించారు

19.12._Thur-Tharanam 1-8.qxd 12/18/2023 7:22 PM Page 4



# వీరాంజనేయ స్వామివారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం

### -ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి



చక్రాయిపేట డిసెంబర్ 18 (తరణం విలేకరి) రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన గండి క్షేత్రంలో ని శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం శాశ్వత నిత్యాన్నదాన పథకానికి కడప నగరం మారుతీ నగర్ వాస్తవ్యులు కొప్పుల గంగి రెడ్డి (యూఎస్ఏ) ధర్మపత్ని లక్ష్మీ రేఖ కుమారుడు భవేష్ రెడ్డి, కుమార్తె దీప్త 1,00,116/- రూపాయలు విరాళం అందజేశారు అని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి అన్నారు. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు.

# విద్యుత్ ఉద్యోగుల కార్మికుల ధర్నా ...

### సిఐటియు

కడప డిసెంబర్ 18 (తరణంవిలేకరి)స్థానిక కడప విద్యుత్ భవన్ ఎదురుగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఉద్యోగులు సిఐటియు అనుబంధ సంఘాలైన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్లు గౌరవ అధ్యక్షుడు కామనురు శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించాయి. ఈ ధర్నా సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను ముఖ్యమంత్రి హామీ మేరకు వెంటనే రెగులైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ యాజమాన్యం విద్యుత్ కార్మికుల పట్ల ఉద్యోగుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తుందని కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. డిస్కం ప్రెసిడెంట్ ఎం శివశంకర్ మాట్లాడుతూ యూనియన్లు చేసుకున్న ఒప్పందం మేరకు విద్యుత్

ఉద్యోగులకు వేతన బకాయిలు కరువు బత్యం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగసుబ్బయ్య శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో కొన్ని డివిజన్లలో ఈపీఎఫ్ సరిగా అమలు కావడం లేదని పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల నాయకులు బాలకృష్ణ సురేంద్ర మాట్లాడుతూ మీటర్ రీడర్ల పీస్ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టి సారించాలని పేర్కొన్నారు జిల్లా




ఉపాధ్యక్షులు కే. సురేంద్రబాబు మాట్లాడుతూ ఈ ధర్నా కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం కాకుంటే ఎస్పీడీసీఎల్ ఆఫీస్ వద్ద ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం వద్దకు వచ్చి సూపరింటెండింగ ఇంజనీర్ తమ పరిధిలోని సమస్యలు పరిష్కారం చేస్తామని, మిగతా వాటిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలియజేయడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఈ ధర్నా కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయబ్ రసూల్ జిల్లా నాయకులు నాగమల్లయ్య రాజంపేట డివిజన్ అధ్యక్షుడు ఎరికల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆద్వర్యంలో జనసేన పార్టీ లో చేరికలు



రాజంపేట. డిసెంబర్. 18 (తరణం ప్రతినిధి)ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు ,సిద్ధాంతాలు నచ్చి

ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం లోని వివిధ పార్టీల నాయకులు రాజంపేట జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆద్వర్యంలో జనసేన పార్టీ లో చేరారు.జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు రాజంపేట పట్టణం యల్లటూరు భవన్ జనసేన పార్టీ కార్యాలయం సోమవారం వారికి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజంపేట జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ రాజంపేట పట్టణం నుంచి వివిధ పార్టీల నాయకులు జనసేన పార్టీ లోకి మద్దతుగా వచ్చినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, జనసేన పార్టీ గెలుపుకు కృషి చేయాలని కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. జనసేన మరియు టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం జరుగుతుందని, వచ్చిన వెంటనే స్థానిక ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ప్రజలకి మీ ద్వారా నమ్మకం ,భరోసా ఇవ్వాలని తెలిపారు.సోమవారం జనసేన పార్టీలో చేరిన వారిలో రాజంపేట కాపు వైసిపి నాయకులు మరియు రాజంపేట కాపు సంక్షేమ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల చలపతి, బలిజ నాయకులు భీమినేని రమేష్, గాజుల చిన్న కుళాయప్ప, కుప్పాల మల్లికార్జున, షేక్ దర్బార్,షేక్ జాబీద్ బాషా,నూర్బాషామౌల,పటాన్ మౌలానా, సీమకుర్తి శివుడు, రుద్రరాజు లక్ష్మీ కర్, సాయి, రాజు, ముమ్మడి రాజు శివశంకర రాజు,తదితరులు చేరారు.

# బంజరు భూములు వివరాలు ఇవ్వాలి.

### ఏపిదళిత వేదిక సిద్ధవటం మండల అధ్యక్షులు బత్తల శివకుమార్.



సిద్దవటం డిసెంబర్ 18(తరణం విలేఖరి) సిద్దవటం మండలంలోని బంజరు భూములు వివరాలు ఇవ్వాలని ఏపిదళిత వేదిక సిద్ధవటం మండల అధ్యక్షులు బత్తల శివకుమార్ తహసీల్దార్ లక్ష్మీదేవిని సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. మండలకేంద్రమైన సిద్దవటంలో సోమవారం వారు మాట్లాడుతూ మండలంలోని కడపాయపల్లి హరిజనవాడ వద్ద 125 ఎకరాల డికేటి భూమి ఉండగా, ఖాజీపల్లి సర్వే నెంబర్ 440 లో దాదాపు 200 ఎకరాలు, లింగంపల్లిలో దాదాపు 65 ఎకరాల డికేటి భూమి ఉందన్నారు. సిద్దవటం మండలంలోని పెన్నానది ఒడ్డున వ్యవసాయ యోగ్యత కలిగిన పోరంబోకుభూములు భూస్వాముల అధీనంలో ఉన్నాయన్నారు. ఆయా వివరాలు సమాచార హక్కు చట్ట ప్రకారం జారీ చేయవలసినదిగా కోరామన్నారు. ఏపి దళిత వేదిక సిద్ధవటం మండల కమిటీ ఆమోదించిన తీర్మానం ప్రకారం సిద్ధవటం మండలంలో దాదాపు 20 గ్రామాలు నదీ పరివాహక ప్రాంతములో నివసించుచున్నారన్నారు. కానీ, నదీ పోరంబోకు భూములు 20 గ్రామాల్లో దళితులకు ఒక సెంటు కూడా ఆక్రమించుటకు వీలు లేకుండా అగ్రవర్ణ భూస్వాములు ఆక్రమించుకొని సాగుచేసుకొనుచున్నారన్నారు. మండలంలోని బంజరు భూములు అక్రమంగా ప్రభుత్వ నిబంధనలు ఏపి అసైన్మెంట్ చట్ట ప్రకారం భూములు పంపిణీ జరగకుండా రాజకీయ పలుకబడి కలిగిన సంపన్నుల అదీనంలో పదులకొద్దీ ఎకరాలు ఉన్నాయన్నారు. కానీ అక్కడ బంజరు భూమిని పొందే అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ వారికి భూములు, పట్టాలు ఇవ్వలేదన్నారు. మండలంలోని బంజరు భూములు వివరాలు ఇవ్వాలని తహసీల్దార్ లక్ష్మీదేవిని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి దళిత వేదిక గౌరవ అధ్యక్షులు పాలెం నారాయణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహ, మండల కన్వీనర్ చలపతి, కో - కన్వీనర్ ఈశ్వరయ్య లు పాల్గొన్నారు.

# బి. కొత్త కోట మండలం లో మస్జీద్లు, దర్గా ల ను క్షేత్ర స్థాయిలో పరిశీలన.

### అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ. కరీముల్లా.

మదనపల్లి డిసెంబర్ 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తంబళ్లపల్లి నియోజకవర్గం బి. కొత్త కోట మండలం లో ఐదు మస్జీద్లు మరియు రెండు దర్గా ల ను క్షేత్ర స్థాయిలో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ. కరీముల్లా సోమవారం పర్యటించి పరిశీలించారు. ముఖ్యం గా బి. కొత్త కోట మండల కేంద్రం బిసి కాలనీ లో గల మస్జీద్ మరియు జమ్మలమ్మ దర్గా తో పాటు శంకరాపురం మరియు బడి కాయలపల్లి లో మాదీనా మస్జీద్ మరియు హాజ్రత్ రహీంశావల్లి దర్గా ను సందర్శించారు. మండల పర్యటన లో భాగంగా విస్తృతంగా మస్జీద్లు మరియు దర్గా ను క్షేత్రస్థాయిలో పర్యటించి అన్ని అంశాలను పరిశీలించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలు మరియు అవసరాలను అడిగి తెలుసుకొన్నారు. అదే విధంగా స్థానిక కమిటీ సభ్యుల తో కలసి సమావేశమై పలు అంశాలు పై చర్చించడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీ ల సంక్షేమం మరియు అభివృద్ధి కి అందిస్తున్న సహాయ సహకారాలను వారికి వివరించారు. మస్జీద్ మరియు దర్గా ల పరిరక్షణ లో భాగంగా వక్ఫ్ బోర్డు నందు వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. నియోజక వర్గ శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి మరియు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ల సహకారం తో సమస్యలను పరిష్కరించి వాటి అభివృద్ధి చేస్తామన్నారు. స్థానికంగా గుర్తించిన సమస్యలను ఎంపీ, ఎమ్మెల్యే ల దృష్టి కి తీసుకు వెళ్లి వారి సహకారాన్ని తీసుకొని వాటిని అభివృద్ధి



చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ పర్యటన లో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ. కరీముల్లా ను ఆయా మస్జీద్ మరియు దర్గా కమిటీ ప్రతినిధులు అభినందిస్తూ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపిపి లక్ష్మి, మత పెద్దలు సలీమ్, రఫీ, చంద్ బాషా, స్థానిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 7వ రోజుకు చేరుకు న్న అంగన్వాడిల సమ్మె

### నల్లచీరెలు ధరించి వినూత్న రీతిలో పాల్గొన్న అంగన్వాడిలు



కమలాపురం, డిసెంబర్ 18(తరణం విలేఖరి)కమలాపురం స్థానిక ఐ.సి.డి.యస్ కార్యాల యం వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో ఏడవ రోజుకు చేరిన అంగన్వాడీల ధర్నాలో అంగన్వాడి లందరూ నల్లచీరలు ధరించి పాల్గొన్నారు.అంగన్వాడిలు తమ న్యాయమైన కోర్కెలు వెంటనే తీర్చాలని ,లేనియెడల సమ్మె ఉ ధృతం చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెదిరించడం సరికాదని హితవు పలికారు.అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి,కనీస వేతన చట్టములతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి అంటూఏఐటియుసి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పీ చంద్రశేఖర్ ల ఆద్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం26 వేల రూపాయలు ఇవ్వాలని నినాదాలు చేశారు.పెండింగ్ లో ఉన్న 2017 టీఏ,డీఏ ఇతర బకాయిల బిల్లులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు లక్ష్మి దేవి,రామలక్ష్మి భవాని సులోచన యశోద రమిజా,విజయలక్ష్మి ప్రభావతి మల్లీశ్వరి, శుభరత్న,వసంత సివమ్మ,కుమారి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ తపాలా వ్యవస్థ పై పార్లమెంట్ లో ప్రస్థావించిన ఎంపీ డా.భీశెట్టి వెంకట సత్యవతి

(అనకాపల్లి.డిసెంబర్18, తరణం ప్రతినిధి)పార్లమెంట్ సమావేశంలో భాగంగా పోస్ట్ ఆఫీస్ బిల్లుపై ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి సోమవారం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారతీయ తపాలా వ్యవస్థ విస్తృతంగా అందుబాటులో ఉన్నప్పటికీ ఈ కంప్యూటర్ సమాజంలో ఉత్తరాలను ఉపయోగించుకోవడం చాలా కష్టంగా మారింది ఇటీవల ఎక్కడ చూసినా కూడా ఇంటర్నెట్లు మొబైల్ ఫోన్స్ ద్వారా సమాచారాన్ని అందిస్తున్నారు దీంతో పోల్చుకుంటే ఎక్కడో గ్రామీణ ప్రాంతాల్లో తప్ప పోస్టల్ సేవలు ఎక్కువ వినియోగించుకోవడం లేదు,1898 యొక్క ఇండియన్ పోస్ట్ ఆఫీస్ చట్టాన్ని రద్దుచేసి మరియు కేంద్ర ప్రభుత్వం యొక్క పోస్ట్ ఆఫీస్ పనితీరు సంబంధించిన విషయాలను వెల్లడించింది కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పోస్టల్ అధికారులు మంజూరు చేసి పోస్ట్ ద్వారా లేఖలు తపాలా స్టాంపులు జారీ చేసే ప్రత్యేక అధికారాన్ని పోస్ట్ ఆఫీస్ కలిగి ఉందని పేర్కొంది ఈ పోస్టల్ సేవలు ద్వారా దేశవ్యాప్తంగా ఎలాంటి సమాచారం అయినా అందించవచ్చని పేర్కొంది ఈ పోస్టల్ సేవలో లాకర్ సదుపాయం ద్వారా నగదు డబ్బు కూడా దాచుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది




పోస్టల్ ద్వారా అనేక సేవలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పార్లమెంట్ లోని బిల్లు ఆమోదించాలని మరియు అధికారులు పోస్టల్ సేవలు ప్రతి ఒక్క లబ్ధిదారులు ఉపయోగించుకునేలాగా చూడాలని అన్నారు.

# సామాన్యులకు అండగా పోలీసులు ప్రజా ఫిర్యాదుల్లో ఎస్పీ ప్రవీణ్ కుమార్



నిర్మల్ 18(తరణం బ్యూరో)సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని, వారితో స్నేహబావంగా మెలగాలని జిల్లా ఎస్పీ సిహెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా పిర్యాదుల విభాగం నిర్వహించారు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను తెలియజేసి అర్జిలను సమర్పించారు, అప్యాయంగా పలకరించి ఓపిగ్గా సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివిధ శాఖలకు చెందిన పోలీసులను ఆదేశించారు, ఈ సందర్భంగా ఎస్పీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... నాణ్యమైన పోలీసు వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించి పోలిసుల గౌరవం మరింత పెంచే విధంగా కృషిచేయాలని తెలిపారు, శాంతి భద్రతలను విఘాతం కల్గించే వారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలుంటాయని సూచించారు, పోలీసుల సహాయం కావాలనుకున్నా వాళృపోలీసు స్టేషన్ లో నిర్భయంగా ధరాఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలి లేదా జిల్లా వాట్సప్ నెం.లి8712659599లికు సమాచారం తెలియజేయాలని ఎస్పి ప్రవీణ్ కుమార్ కొరారు

# ముగిసిన దత్తాత్రేయ ఉత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ డిసెంబర్ 18(తరణం బ్యూరో) కోరిన కోర్కెలు తీర్చే త్రియంష సంభూతకుడు శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ఉత్సవాలు ఘనంగా జరిగాయి నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తి గ్రామ పవిత్ర ఉత్తర వాహిని గోదావరి తీరాన వెలసిన దత్తాత్రేయ స్వామి ఉత్సవాలు గత మూడు రోజులుగా జరిగాయి చివరి రోజు ఖానాపూర్ నూతన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే కు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొనకేని దయానంద్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ తో పాటు బాదన కుర్తి చింతలపేట కాంగ్రెస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు

# నేడు శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

ఖానాపూర్ డిసెంబర్ 18(తరణం బ్యూరో) ఖానాపూర్ మండల కేంద్రంలోని తిమ్మాపూర్ శివాజీ నగర్ లో గల శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం మంగళవారం జరుగుతుందని కమిటీ తెలిపింది గత రెండు సంవత్సరాల క్రితం భక్తులతో నిర్మించిన ఆలయంలో పుణ్యా వచనం హెూమం యజ్ఞం తదితర కార్యక్రమాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నాయకులు బక్క శెట్టి లక్ష్మణ్ కారింగులరాములు అక్షంతల ప్రభాకర్ జి,రాజేందర్గౌడ్ ద్యావతి రాజేశ్వర్ గోడ పురం సందీప్ కిషోర్ తెలిపారు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# ముజుగి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### డిపో మేనేజర్ కు వినతి



నిర్మల్ డిసెంబర్ 18(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లాలోని ముజుగి గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ ప్రతిమారెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# “జూలీ” (జాగిలం) అనారోగ్యంతో మృతి

### నివాలులు అర్పించిన ఎస్పీ ప్రవీణ్ కుమార్



నిర్మల్ డిసెంబర్ 18) తరణం బ్యూరో)పలు హత్య, దొంగతనాల కేసులను ఛేదించడంలో “జూలీ” విశేష ప్రతిభ కనబరచి విస్తృత సేవలు అందించిననిర్మల్ జిల్లా పోలీస్ శాఖకు చెందిన ‘జూలీ’ అనే జాగిలం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జాగిలానికి నివాళులర్పించారు 2018 నుంచి ‘జూలీ’ పలు నేర కేసుల్లో కీలక పాత్ర వహించిందని ఎస్పీ తెలిపారు. సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందగా.. జిల్లా పోలీసు కార్యాలయంలో ‘జూలీ’ పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి అంత్యక్రియలు జరిపారు.జిల్లా పోలీసు శాఖకు ‘జూలీ’ చేసిన సేవలు వెలకట్టలేనివని.. చిరస్మరణీయమైన సేవలు అందించిందని గారు కొనియాడారు. జాగిలం మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు పోలీసు అధికారులు, సిబ్బంది మౌనం పాటించారు. లాబ్ జాతికి చెందిన జాగిలం ‘జూలీ’ అక్టోబర్ 14, 2016న జన్మించింది. రంగారెడ్డి జిల్లాలోని కెనైన్ ట్రైనింగ్ సెంటర్ ఐఐటీఏ మొయినాబాద్లో 8 నెలల శిక్షణ పూర్తి చేసుకుంది. శిక్షణ సమయంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి, నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో ఫిబ్రవరి 25, 2018 నుంచి నేర విభాగంలో విధులు నిర్వర్తిస్తు, విఐపి, వీవీఐపి బందోబస్తులో విధులు నిర్వర్తిస్తు, పలు హత్య, దొంగతనాల కేసులను ఛేదించడంలో ‘జూలీ’ ప్రతిభ కనబరిచిందనీ.అన్నారు విధి నిర్వహణలో మాత్రమే కాకుండా పలు జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొని ప్రతిభ చాటింది. ‘జూలీ’కు పోలీసు లాంఛనాలతో సోమళవారం అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్పి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు రాంనిరంజన్, రమేష్, రామకృష్ణ, యంటిఓ వినోద్, జాగిలంల సంరక్షకులు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న..ఆదిల్ పటేల్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 18 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలో గల రాజా రాజేశ్వరి నగర్ సీ బ్లాకు లోని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేద మూర్తులు భార్గవ గురు స్వామి ఆశీస్సులతో విజయ కృష్ణ గురు స్వామి ఆధ్వర్యంలో, మహ శాస్త్ర హరి హర పుత్ర శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం జరిగింది. ఈ అయ్యప్ప పడి పూజ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ యువజన నాయకులు ఆదిల్ పటేల్ ముఖ్యాతితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరికి ఆ అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని, ఆ దేవుని కరుణ కటాక్షాలు పొందాలని, ఆ అయ్యప్ప స్వామిని వేడుకుంటున్నాని అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఆదిల్ పటేల్ తో పాటు విజయకృష్ణ, మధు ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, చిట్టీ రాజు బాబు, రవి సాగర్, సూర్యనారాయణ, సత్యాందర్ సింగ్, అజయ్ సింగ్, విజయ్ సింగ్, శ్రీనివాస్ రావు, ప్రకాష్ రావు, శ్రీకర్, చౌదరి, పవన్, ప్రసాద్ రావు, నరేష్ కుమార్, శివ లింగం, కోటేశ్వరరావు, రాజశేఖర్ యాదవ్, నరేష్, శ్రీనివాసులు, వెంకటేష్, మల్లేష్ యాదవ్, అమిత్ కుమార్ ప్రజాపతి, మంగళగిరి, వెంకట సుబ్బయ్య, అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రజక సంఘాల ఆత్మీయ సమ్మేళనం

### ఐలమ్మ స్ఫూర్తితో పోరాడాలి..జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు కుమారస్వామి



శేరిలింగంపల్లి, డిసెంబర్ 18 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం రజక సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రజకులు ఆత్మగౌరవంతో జీవించాలి అని, మన హక్కులను మనం పోరాడి సాధించుకోవాలి అని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బొటానికల్ గార్డెన్ శ్రీరామ్ నగర్ లో శ్రీరామ రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘాల ఆత్మీయ సమ్మేళనం పొనుగోటి సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ.. రజకుల అభ్యున్నతి కోసం జాతీయ బీసీ దళ్ ఎప్పటి నుండో కృషి చేస్తోందని అన్నారు. దుండ్ర కుమారస్వామి గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తినే నమ్ముకున్న అనేక రజక కుటుంబాలు తమ రెక్కల కష్టం మీదే జీవనం సాగిస్తున్నాయి. రజకులకు ఏ కష్టం వచ్చినా మేము ఉన్నామనే విషయం గుర్తుపెట్టుకోవాలి భరోసా ఇచ్చారు దుండ్ర కుమారస్వామి. రజకులు శ్రమ దోపిడీకి గురై సమాజంలో చిన్నచూపుకు గురవుతూ ఉన్నారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా రజకులు కూడా ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు దుండ్ర కుమారస్వామి. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రజకులు ఆత్మగౌరవంతో ముందుకు వెళ్లాలని దుండ్ర కుమారస్వామి సూచించారు. ఆనాడు ఐలమ్మ రోకలిబండనే ఆయుధంగా చేసుకొని పోరాడారు. ఆమె వారసులం మనమేమీ దేనిలో కూడా తీసిపోకూడదు. ఉద్యమాలు పోరాటాలు చేసి చాకలి కులం అనే పేరు నుండి రజక కులం పేరుగా మార్చించుకున్నప్పటికీ మన రజకుల జీవితాలలో ఆర్థిక సామాజిక రాజకీయ మార్పులు రాలేదని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన సామాజికంగా సాంఘికంగా వెనుకబడి ఉన్నాము అని అన్నారు. రజకులంతా తమ పిల్లలను బాగా చదివించాలి, ఆర్థికంగా స్థిరపడాలి, రజక కులస్థులకు నామినేటేడ్ పదవులు దక్కాలి, రజకుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి అభివృద్ధికి కృషిచేసేలా ప్రభుత్వాన్ని మనమందరూ కోరదాం. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా చేతివృత్తులకు సహాయం పేరిటన వృత్తి బజార్ ని రంగారెడ్డి జిల్లా నుంచి మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ రజక సంఘ గౌరవ అధ్యక్షులు రాజు, అధ్యక్షుడు సందీప్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి జానీ, కార్యదర్శి వెంకన్న, కోశాధికారి ధర్మ, అయ్యప్ప సోసైటీ రజక సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, తెలంగాణ రాష్ట్రం నుంచి పలు రజక సంఘాల నాయకులు, బీసీ దళ్ రంగారెడ్డి జిల్లా యూత్ ప్రెసిడెంట్ సాయి యాదవ్, మేధావులు, న్యాయవాదులు, ఉద్యమ నేతలు, రాష్ట్రస్థాయి నాయకులు, యువజన నాయకులు వినయ్, కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, శ్రీనివాస్, శ్రీ రామ్, ఎల్లయ్య, మల్లేష్ సుబ్రహ్మణ్యం, విద్యార్థి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జీఎంఆర్ హ్యాట్రిక్ విజయం సాదించినందుకు సన్మానం

### కాట రాజు గౌడ్, సునీత



పఠాన్ చేరు, డిసెంబర్ 18 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్ట పైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాటా రాజు గౌడ్, సునితల ఆధ్వర్యంలో పఠాన్ చేరు నుండి మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డినీ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడోసారి విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్. కౌన్సిలర్లు, ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులుసత్వరమే పరిష్కరించాలి

### జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

నిర్మల్ డిసెంబర్ 18(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా లో ప్రతిసోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించె ప్రజావాణి కార్యక్రమానికి 27 దరఖాస్తులు వచ్చాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన అధికారులను ఆదేశించారు. ప్రజావాణి వినతుల పై ప్రజావాణి సైట్ లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్. వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



19.12._Thur-Tharanam 1-8.qxd 12/18/2023 7:22 PM Page 6



# "రేవంత్ రెడ్డి" హయాంలో జర్నలిస్టుల కల నెరవేరేనా.

## -పదేళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులు...

## - స్వరాష్ట్రంలో నెరవేరని జర్నలిస్టుల కల...

## జర్నలిస్టుల స్వప్నం సాకారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన "నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్"




హైదరాబాద్/ వార్తా ప్రపంచం/ డిసెంబర్ 17: స్వరాష్ట్రంలో స్వప్నం నెరవేరక బంగారు తెలంగాణలో భవిత్యం కానరాక ఇళ్ల స్థలాల కోసం పదేళ్లుగా కళ్ళు కాయలు చేసుకుని ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కల రేవంత్ రెడ్డి హయాంలో నెరవేరుతుందా..? తెలంగాణ ఉద్యమానికి ఊపిరి లూధినా జర్నలిస్టులను గత పాలకులు నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో ఇప్పుడైనా తమ కల నెరవేరుతుందా అని తెలంగాణ గడ్డపై కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ సర్కార్ పై ఆశగా ఎదురుచూస్తున్నారు జర్నలిస్టులు.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల స్వప్నం సాకారం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు "నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్" నాయకులు...ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభమైన జర్నలిస్టుల బతుకులు స్వరాష్ట్రంలో పూర్తిగా నిర్వీర్య అయ్యాయని చెప్పాలి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులు అంటే ఒక గౌరవం, ఒక విలువ బాగుండేది. జర్నలిస్టుల అభిప్రాయాలను గౌరవిస్తూనే వారు వార్తల రూపంలో వేలెత్తి చూపే అంశాలను పరిగణలోనికి తీసుకునేవారు గత పాలకులు. జర్నలిస్టులు నోరు తెరిచి ఇది మా సమస్య అని చెప్పుకోవలసిన పరిస్థితి ఉండేది కాదు. ఒకవేళ నోరు తెరిచి అడిగితే ఆలస్యంగానే సరే వారి సమస్యలను పరిష్కరించే వారు గత పాలకులు. కానీ స్వరాష్ట్రంలో జర్నలిస్టుల బతుకులు పూర్తిగా మారిపోయాయి ఎంతగా మారిపోయాయి అంటే పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయింది. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో ఉద్యమానికి ఊపిరి లూదారు తెలంగాణ జర్నలిస్టులు.. గల్లీలో మొదలైన ఉద్యమాన్ని ఢిల్లీ దాకా దాటించింది జర్నలిస్టులే. తెలంగాణ ఉద్యమానికి ప్రపంచానికి చాటడంతో పాటు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ స్వప్నాని సహకారం చేసేలా చేశారు జర్నలిస్టులు. అయితే ఇందుకు కారణం లేకపోలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో సాయం జరగడం లేదు. కనీసం సొంత రాష్ట్రం ఉంటే మన సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయని ఆశించారు తెలంగాణ జర్నలిస్టులు.. ఈ కారణంగానే జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారు... ఉద్యమానికి ఊపిరి లోది ప్రపంచానికి చాటారు... ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల కోట్లాదిమంది తెలంగాణ ప్రజానీకంతో పాటు జర్నలిస్టులు ఎంతో సంబరపడ్డారు. కానీ అనుభవం అయితే తప్ప అన్నట్లుగా స్వరాష్ట్రం ఏర్పాటు అయ్యాక జర్నలిస్టులకు తత్వం బోధ పడలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పాలకులు అవలంబించిన నియంత్రత్వ పోవడలతో జర్నలిస్టుల బతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయింది. తూతు మంత్రముగా ప్రభుత్వ మంజూరు చేసిన హెల్త్ కార్డులు పనిచేయక... ఇళ్ల స్థలాల సమస్య నెరవేరక ఆర్థిక సమస్యలతో అర్ధాకరితో తణుకు చాలించిన జర్నలిస్టులు కోకొల్లలు.. కరోనా వేల ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించిన జర్నలిస్టులు.. ప్రపంచవ్యాప్తంగా కరోనా కల్లోలం సృష్టిస్తున్న వేళ వైద్యులు, పోలీసులతో సమానంగా జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి వీధులు నిర్వహించారు. ఫలితం.. తెలంగాణలో కరోనా కాటుకు గురై వైద్యం చేయించుకునేందుకు సరైన ఆర్థిక స్థోమత లేక అసువులు బారిన జర్నలిస్టులు ఎందరో ఉన్నారు. కానీ కరోనా కాటుకు బలైపోయిన ఏ ఒక్క జర్నలిస్టు కుటుంబాలను బంగారు తెలంగాణ పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇదిలా ఉండగా ఉమ్మడి రాష్ట్రం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే సంప్రదాయం ఉండేది. కానీ స్వరాష్ట్రం ఏర్పాటు అయ్యాక జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లారు పాలకులు. దీనితో గడిచిన 10 సంవత్సరాలుగా ఇళ్ళ స్థలాలతోపాటు, హెల్త్ కార్డుల సమస్య పరిష్కారం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో మార్పుకు సంకేతంగా తెలంగాణ ప్రజల బంగారు తెలంగాణ పాలకులకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ సర్కార్ పై తెలంగాణ జర్నలిస్టులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తారని అందరూ ఆశాభావంతో ఉన్నారు. సో... ఇప్పటికైనా తెలంగాణ జర్నలిస్టుల స్వప్నం సాకారం అవుతుందో లేదో వేచి చూడాల్సిందే....?

# బిజెపి నాయకుల సమావేశం నిర్వహణ



ఒంటిమిట్ట డిసెంబర్ 18 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు అధ్యక్షతన మండల ముఖ్య నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ శ్రీరామా జగదీష్ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మండలంలో బిజెపి సంస్థాగతంగా బలోపేతం కావడం, ప్రజాక్షేత్రంలో వివిధ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళిక పై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ర్ రామా జగదీష్ స్వామి మాట్లాడుతూ రాజంపేటలో శాసనసభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్ వారి వారి స్వలాభాలు చూసుకుంటూ నియోజవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని అన్నారు. ఇతర నియోజవర్గాల ఎమ్మెల్యేలు అంతో ఇంతో వాళ్ళ నియోజకవర్గం గురించి ఆలోచిస్తూ ఉంటే బహుముఖ ప్రణాళికతో ముందు చూపుతో నియోజకవర్గ అభివృద్ధి కొరకు భారీ ప్రాజెక్టులు తేకపోగా చిన్న చిన్న అభివృద్ధి పథకాలను కూడా తీసుకురాలేకపోవడం సిగ్గుచేటని అన్నారు. వారి హయాంలోనే అన్నమయ్య డ్యాం కొట్టుకుపోవడం జిల్లా కేంద్రం లేకపోవడం ఆఖరికి జిల్లా పరిషత్ చైర్మన్ సొంత మండలం కూడా మారిపోయి నియోజకవర్గంలోని ఒంటిమిట్ట పుణ్యక్షేత్రం కడప జిల్లాలోకి మారిపోవడం జిల్లా పరిషత్ చైర్మన్ పరిస్థితి కూడా మారిందని అన్నారు. ఈ కార్యక్రమం కు జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాజు, మండల రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి హరిప్రసాద్, జిల్లా సీనియర్ నాయకులు గంగిరెడ్డి, నాగేశ్వరరావు బి జె వై ఎమ్ భానుప్రకాష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# "మైనారిటీ హక్కుల దినోత్సవం"






కడప, డిసెంబర్ 18 (తరణం ప్రతినిధి ) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్ బాబా ఫక్రుద్దీన్ "మైనారిటీ హక్కుల దినోత్సవం" సందర్భంగా మునిసిపల్ కార్పొరేషన్ ఉర్దూ బాయ్స్ హై స్కూల్, మద్రాస్ రోడ్, కడప నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోని మైనారిటీ వర్గాల హక్కులను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 18న మైనారిటీ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటారు అని అన్నరు. ప్రస్తుత మైనారిటీల శాతం దేశంలోని మొత్తం జనాభాలో 19.3% ఉంది. మైనారిటీల హక్కుల దినోత్సవం లక్ష్యం: మైనారిటీల హక్కుల దినోత్సవం స్వేచ్ఛ మరియు సమాన అవకాశాలను మైనారిటీలకు అలాగే ఆ హక్కులపై అవగాహన పెంచుకోవడం. ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు మరియు జొరాస్ట్రియన్‌లు (పార్సీలు) నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీస్ చట్టం, 1992లోని సెక్షన్ 2 (సి) ప్రకారం మైనారిటీ కమ్యూనిటీలుగా ప్రకటించబడ్డారు అని అన్నారు. రాజ్యాంగ హక్కులు:ఆర్టికల్ 14: పౌరుల హక్కు 'చట్టం ముందు సమానత్వం' మరియు 'చట్టాల సమాన రక్షణ'.ఆర్టికల్ 15: ఇది మతం, జాతి, కులం, లింగం లేదా పుట్టిన ప్రదేశం ఆధారంగా పౌరుల పట్ల వివక్షను నిషేధిస్తుంది.ఆర్టికల్ 16: ఇది రాష్ట్రంలోని ఏదైనా కార్యాలయానికి ఉపాధి లేదా నియామకానికి సంబంధించిన విషయాలలో పౌరులందరికీ సమాన అవకాశాలను అందిస్తుంది.ఆర్టికల్ 25: మనస్సాక్షి స్వేచ్ఛ మరియు స్వేచ్ఛగా మతాన్ని ప్రకటించే, ఆచరించే మరియు ప్రచారం చేసే హక్కు.ఆర్టికల్ 26: అన్ని మత సమూహాలకు మతపరమైన వ్యవహారాలను నిర్వహించే స్వేచ్ఛ.ఆర్టికల్ 27: ఏదైనా నిర్దిష్ట మతం లేదా మతపరమైన తెగల ప్రచారం లేదా నిర్వహణ కోసం పన్నులు చెల్లించకుండా స్వేచ్ఛ.ఆర్టికల్ 28: విద్యాసంస్థల్లో మతపరమైన బోధన లేదా మతపరమైన ఆరాధనకు హాజరయ్యే వ్యక్తి యొక్క స్వేచ్ఛ నిర్వహించబడుతుంది.ఆర్టికల్ 29: భారతదేశంలోని ఏదైనా సమూహం దాని స్వంత భాష, లిపి లేదా సంస్కృతిని కలిగి ఉంటే, దానిని పరిరక్షించే హక్కు ఉంటుంది.ఆర్టికల్ 30: మైనారిటీలందరికీ వారి స్వంత విద్యాసంస్థలను స్థాపించి, నిర్వహించుకునే హక్కు ఉంటుంది అని అన్నారు. మైనారిటీ నిర్వహించే సంస్థలకు సహాయం మంజూరు చేయడంపై రాష్ట్రం వివక్ష చూపదు అని అన్నారు.ఆర్టికల్ 350%దీ%: ఈ కథనం భారతదేశంలోని భాషా మైనారిటీల కోసం ప్రత్యేక అధికారి కార్యాలయాన్ని సృష్టిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్-శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్-పి. మనోహర్, హెడ్మాస్టర్ - కె.పుష్పలత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్త మాధవరం లో కళాజాతర కార్యక్రమం




ఒంటిమిట్ట డిసెంబర్ 18 తరణం విలేఖరి డీసీసీ బ్యాంక్ (కడప బ్యాంక్) ఆధ్వర్యంలో సోమవారం ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరంలో కళాజాతర కార్యక్రమం నిర్వహించారు. బ్యాంక్ వారు అందించే అపరిమిత సేవలు గురించి మండల ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమం చేయడం జరిగింది. బ్యాంక్ లో వ్యవసాయ, వ్యవసాయేతర లోన్స్, అన్ని రకాల రిటైల్ లోన్స్, డ్వాక్రా మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తూ, డిపాసిట్ పైన అన్ని బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ ఇస్తున్నామని, చిన్న పిల్లలకు పొదుపు అకౌంట్స్, చిరు వ్యాపారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మన బ్యాంక్ నందు ప్రభుత్వం అందజేయు సబ్సిడీ కొరకు ఋణాలు, మరియు పి ఎం ఎస్ బి వై, పి ఎం జె జె బి వై ఇన్సూరెన్స్ వంటి అన్ని సేవలను అందిస్తోందని తెల్పినారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సుచిత్ర, ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్, సంఘము సీఈఓ వేణు గోపాల రాజు, జనార్ధన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల స్థాయి సైన్స్ ఫెయిర్

లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 18 తరణం విలేఖరి లకిరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్ లో నేడు మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి తెలిపారు ఈ సైన్స్ ఫెయిర్ లో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు వారి పాఠశాలలో ప్రథమంగా నిలిచిన ఎగ్జిబిట్స్ తో పాల్గొనాలన్నారు మండల స్థాయికి ఎంపికైన ఎగ్జిబిట్స్ ను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కు మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎంలు విద్యార్థులతో హాజరుకావాలని ఆయన తెలిపారు

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాటశాలకు సౌండ్ సిస్టం వితరణ




రాజంపేట డిసెంబర్ 18 (తరణం ప్రతినిధి)మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షుడు యస్ అబ్దుల్లా, డైరెక్టర్ వై. నంద కిషోర్, ఉపాధ్యక్షులు రిటైర్డ్ లెక్చరర్ బి. రామచంద్ర నాయుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు వేణు గోపాల్ నాయుడు పాల్గొని హై స్కూల్ ప్రధాపాధ్యాయురాలు నాగమణి, ఉపాధ్యాయుడు వెంకటయ్య కి పాఠశాల కొరకు సౌండ్ సిస్టం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మానవత సభ్యులు ప్రసంగించి సంస్థ చేస్తున్న ముఖ్య సేవల గురించి తెలిపారు. ఉపాధ్యాయులు సంస్థ చేస్తున్న సేవల గురించి తెలుసుకుని పలువురు సంస్థలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ సభ్యు లకి ధన్యవాదాలు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలని అంతవరకు ఉద్యమాలు



లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 18 తరణం విలేఖరిఅంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాలు ఆగమని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి పేర్కొన్నారు అంగన్వాడీలు నిరవధిక సమ్మె సోమవారం ఏడవ రోజుకు చేరింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగన్వాడి వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారి డిమాండ్ చేశారు కనీస వేతనం 206 వేల రూపాయలు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సమస్యలు పరిష్కరించాలని వారి కోరారు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఉదయించి సాయంత్రం వరకు అన్ని ట్యాబులతో పనులు చేస్తున్నామని అయినా చాలీచాలని జీతాలతో జీవనం ఎలా సాగించాలని కనీస వేతనం ఇచ్చి ఆదుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంగన్వాడీలు పాల్గొన్నారు

19.12._Thur-Tharanam 1-8.qxd 12/18/2023 7:22 PM Page 7



# 56 బీసీ కార్పొరేషన్లకు నిధులు విధులు వెంటనే కేటాయించాలి

## ఓబీసీ మోర్చా

రాయచోటి డిసెంబర్ 18 తరణం ప్రతినిధి రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయం నందు బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని కలెక్టర్ కార్యాలయాల దగ్గర ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేపన శివప్రసాద్ గారి ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగు0ట రమేష్ నాయుడు మాట్లాడుతూ బీసీలకు కల్లబొల్లి మాటల చెప్పి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఎలాంటి న్యాయం చేయకపోగా 56 కార్పొరేషన్ల పేరుతో వారికి పదవులు ఇచ్చి కనీసం కూర్చోవడానికి వల్లలు కూడా ఏర్పాటు చేయకుండా ఎలాంటి నిధులు విధులు లేకుండా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కేంద్రంలో నరేంద్ర మోడీ గారి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కమిషన్కు రాజ్యాంగబద్ధ చట్టబద్ధత కల్పించడం జరిగిందని రాష్ట్రంలో మాత్రం జగన్మోహన్ రెడ్డి గారు ఎలాంటి రాజ్యాంగబద్ధం లేకుండా ఊరికే ఉత్తుత్తి బీసీ కమిషన్ ఏర్పాటు చేసి బీసీ సమాజాన్ని మొత్తం మోసం చేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి డిమాండ్ చేయడం ఏమనగా 56 కార్పొరేషన్ లకు వెంటనే నిధులు విధులు కేటాయించాలని అలాగే బీసీ కమిషన్కు రాష్ట్రస్థాయిలో చట్టబద్ధత కల్పించాలని మొత్తం బీసీ సమాజానికి జగన్మోహన్ రెడ్డి గారు బహిరంగ క్షమాపణ చెప్పాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గజపతిరాజు , మదనపల్లి పట్టణ అధ్యక్షుడు జన్మన్ రాజు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసరాజు బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనం బాలాజీ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్కినేని వేణుగోపాల్ బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ రాజా, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ పి మహేష్ బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు రెడ్డి ప్రసాద్ బత్తల హరిబాబు, చిన్నప్ప నాయుడు, తదితరులు పాల్గొన్నారు



# ప్రపంచ తెలుగు మహాసభలకు విరజానంద స్వామికి ఆహ్వానం



బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 18(తరణం విలేఖరి) జనవరి 5, 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరంలోని కళాశాలలో నిర్వహించనున్న రెండవ ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరుకావాలని బ్రహ్మంగారి మఠంలోని అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానంద స్వామికి ఆహ్వానం అందింది.ఈ మేరకు ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. తెలుగు మహాసభలను విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని విరజానంద స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్రలేఖనం సుమన్, బొల్లు రామ్మోహన్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏఆర్ సురేష్ కి సన్మానం.

### విజయభారతి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సేతు.



మదనపల్లి డిసెంబర్ 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై చేతులమీదుగా అవార్డు అందుకున్న కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏఆర్ సురేష్ ను విజయభారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సేతు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి సన్మానించారు. సోమవారం విజయభారతి ఇంగ్లీష్ మీడియంహైస్కూల్ నందు జరిగిన కార్యక్రమం లో డాక్టర్ ఎన్ సేతు ఆయనకు పుష్ప గుచ్చం అందించి, గజ మాల తో పాటు దుశ్శాలువ తో సన్మానించి అభినందనలు తెలిపారు. అలాగే అవార్డు ను జ్ఞాపికను అందించి కరాటే విభాగం లో సురేష్ అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ మరింత మందికి ఆదర్శంగా నిలిచి కరాటే విద్య కు వన్నె తీసుకురావాలని సేతు ఆకాంక్షించారు. కరాటే మాస్టర్ డాక్టర్ ఏ ఆర్ సురేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఆదరిస్తూ అభిమానిస్తున్న డాక్టర్ సేతు కు, హై స్కూల్ ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 7వ రోజుకు చేరుకు న్న అంగన్వాడిల సమ్మె

### నల్లచీరెలు ధరించి వినూత్న రీతిలో పాల్గొన్న అంగన్వాడిలు



కమలాపురం, డిసెంబర్ 18(తరణం విలేఖరి)కమలాపురం స్థానిక ఐ.సి.డి.యస్ కార్యాల యం వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో ఏడవ రోజుకు చేరిన అంగన్వాడీల ధర్నాలో అంగన్వాడి లందరూ నల్లచీరలు ధరించి పాల్గొన్నారు.అంగన్వాడిలు తమ న్యాయమైన కోర్కెలు వెంటనే తీర్చాలని ,లేనియెడల సమ్మె ఉధృతం చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెదిరించడం సరికాదని హితవు పలికారు.అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి,కనీస వేతన చట్టములతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి అంటూఏఐటియుసి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పీ చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం26 వేల రూపాయలు ఇవ్వాలని నినాదాలు చేశారు.

పెండింగ్ లో ఉన్న 2017 టీఏ,డీఏ ఇతర బకాయిల బిల్లులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు లక్ష్మి దేవి,రామలక్ష్మి భవాని సులోచన యశోద రమిజా,విజయలక్ష్మి ప్రభావతి మల్లీశ్వరి, శుభరత్న,వసంత సివమ్మ,కుమారి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..



నెల్లూరు డిసెంబర్ 18(తరణం బ్యూరో )రైతులు, ప్రజల ప్రయోజనాలే పరమావధిగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్దఎత్తున చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం తోటపల్లి గూడూరు మండలం విలుకానిపల్లి గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారు, వినాయకుని ఆలయాల నిర్మాణానికి శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.అనంతరం విలుకానిపల్లి గ్రామంలో రూ. 5లక్షలతో నిర్మించిన సైడ్ కాలువలు, రూ. 40 లక్షలతో నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్యం గల వ్యవసాయ గోడౌన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజల అభీష్టం మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. రూ. 20 లక్షల టీటీడీ నిధులతో విలుకానిపల్లిలో మహాలక్ష్మి అమ్మవారు, వినాయకుని ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, వీలైనంత త్వరలోనే ఆలయ నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభోత్సవం చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, తాగునీరు, సాగునీరువసతి వంటి మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున కల్పిస్తున్నామన్నారు. ఒకపక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధికి అగ్రతాంబూలం వేస్తున్నామన్నారు. అలాగే గ్రామాల్లో రైతులు తమ ధాన్యం నిల్వలను వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఉంచుకునేందుకు బహుళార్ధ సాధక ప్రయోజనం గల వ్యవసాయ గోడౌన్లను నిర్మించి ప్రారంభిస్తున్నామన్నారు. అన్నదాతకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నామని, ఈ క్రాప్ బుకింగ్ ఆధారంగా ఇన్సూరెన్స్ అందజేస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు ఆ సీజన్లోనే పంట వేసేలా సబ్సిడీపై వరి విత్తనాలు, నష్టపరిహారం అందజేస్తున్నామన్నారు. అన్నదాతకు అన్ని విధాల అండగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శేషమ్మ, తాసిల్దార్ లావణ్య, ఎంపీడీవో ప్రత్యూష, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిలకపేటలో పొంగిపొర్లుతున్న మురుగు కాలవలు

### దుర్వాసనతో అవస్థలు పడుతున్న స్థానికులు
### సంఘటన స్థలం, బాధితుల మొరను వీడియో
### తీసి నేరుగా కమిషనర్ కి పంపిన ఎమ్మెల్యే

(విశాఖపట్నం.డిసెంబర్18, తరణం ప్రతినిధి)దక్షిణ నియోజకవర్గం 39,వ వార్డు చిలకపేటలో గత పది రోజులుగా మురుకు కాలవలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇంటి ముందటే గెడ్డలో చెత్త చేదారంతో నిండిపోవడంతో భరించలేని దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఫిర్యాదు మేరకు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి స్పందించారు.నేరుగా ఆ ప్రాంతాన్ని పర్యటించి రోడ్లపైనే నిల్వ ఉన్న మురుగు కాలవలను,స్థానికులు మొరపెట్టుకుంటున్న బాధను వీడియో తీసి నేరుగా జీవీఎంసీ కమిషనర్ కు పంపించారు. ఫోన్ ద్వారా మాట్లాడి ఇక్కడి పరిస్థితిని వివరించారు. కనీసం ఇంటి నుండి అడుగు బయటకు వేయని దుస్థితి ఉందని వెల్లడించారు,చిన్నపిల్లలు, వృద్ధులు మరింత ఇబ్బందులు పడుతున్నారని,వ్యాధులు ప్రబలకుండా తక్షణమే ఇక్కడి పరిస్థితిని చక్కదిద్దాలని ఆదేశించారు.పోర్టు గోడ వద్ద అడ్డు వేసి ప్రవహించే కాలువ మూసి వేయడంతో కాలవుల్లో నీరు ఇళ్ల వద్ద నిల్వ ఉండిపోయాయన్నారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికులు తీస్తున్నప్పటికీ ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్నారు.తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం మార్గం చూపాలని జీవీఎంసీ కమిషనర్ ను ఎమ్మెల్యే వాసుపల్లి విజ్ఞప్తి చేశారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

### కబడి పోటీలను ప్రారంభించిన
### బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్

రాజంపేట.డిసెంబర్.18 (తరణం ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్న బిజెపి కే లో నమో కబడ్డీ పోటీలను సోమవారం రాజంపేటలోని బిజెపి కార్యాలయం ఆవరణంలో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ ప్రారంభించారు. ఈ పోటీలకు రాజంపేట పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల నుంచి 15 జట్లు కబడ్డీ క్రీడాకారులు హాజరై తోటి క్రీడాకారులతో తలపడ్డారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి క్రీడాకారులను వెలికి తీసేందుకు బిజెపి ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. క్రీడల కోసం 3400 కోట్లు రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. 2014లో అప్పుడున్న ప్రభుత్వాలు క్రీడల కోసం కేవలం 874 కోట్లు కేటాయిస్తే ప్రస్తుతం ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందుకు నాలుగు రెట్లు పెంచి 3400 కోట్లు రూపాయలు కేటాయించడం చూస్తే ఆయనకు గ్రామీణ క్రీడల పట్ల ,క్రీడాకారుల పట్ల ఎంత శ్రద్ధ ఉందో స్పష్టంగా అర్థమవుతుందని వివరించారు. ప్రధానమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం ప్రకారం ప్రస్తుతం భారతదేశ వ్యాప్తంగా పారా క్రీడల్లో 111 పథకాలు, ఏషియన్ క్రీడల్లో 107 పథకాలు ,28 స్వర్ణ పథకాలు మన క్రీడాకారులు కైవసం చేసుకున్నారు అని అన్నారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల నుంచి 3,000 మంది క్రీడాకారులను వెలికి తీసి వారికి అంతర్జాతీయ



క్రీడాకారులతో దీటుగా రాణించేలా అంతర్జాతీయ క్రీడా నైపుణ్య సంస్థల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారని తెలిపారు. ఇందులో చాలామంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న యువకులకు విద్య అబ్బక పోవచ్చునని గుర్తించిన నరేంద్ర మోడీ గ్రామీణ యువకుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కేలో నమో కబడ్డీ పోటీలను నిర్వహించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని జాతీయ స్థాయి పోటీలకు పంపించి క్రీడలు పట్ల ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. దీంతో మంచి పథకాలను సాధించిన గ్రామీణ క్రీడాకారులు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో మంచి ఉద్యోగాలు కూడా సాధిస్తున్నారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ,జిల్లా ఉపాధ్యక్షులు వై సురేష్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, అసెంబ్లీ ఇన్చార్జ్ రామ్ జగదీష్ స్వామి, బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ వెంకటరామ రాజు, రాజంపేట అసెంబ్లీ కో కన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్ ,జిల్లా కార్యదర్శి సమ్మెట నరేందర్ రాజు ,మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ, డాక్టర్ తోటరామయ్య లతో పాటు పెద్ద ఎత్తున బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

19.12._Thur-Tharanam 1-8.qxd 12/18/2023 7:22 PM Page 8



# పేద ప్రజల పాలిట సంజీవిని డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం

**-జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**
**-అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కవరేజీ**
**-ఆరోగ్యశ్రీ పరిధిలో చికిత్సలనందించే వ్యాధుల సంఖ్య 3257 కి పెంపు**
**-గడిచిన నాలుగేళ్లలో జిల్లాలో 2,64,346 కేసులకు సంబంధించి రూ.597.48 కోట్లు ఖర్చు**
**-జిల్లాలో 7,76,397 ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు కాగా.. ఇప్పటికీ 7,41,214 కార్డులు పంపిణీ**
**-జిల్లాలో 7.76 లక్షల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ భరోసా**



కడప, డిసెంబర్ 18 (తరణం బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతో అమలు చేస్తున్న డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం సేవలు..హాపేదల పాలిట సంజీవనిగా ఉపయోగపడుతున్నాయని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ప్రశంసించారు.సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు వర్చువల్ విధానం ద్వారా ఆరోగ్యశ్రీ మెగా అవగాహన కార్యక్రమాన్ని.. నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా.కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి, మైదుకూరు, బద్వేలు ఎమ్మెల్యేలు ఎస్. రఘురామిరెడ్డి, డా. డి.సుధా, రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ కమీషన్ మెంబర్ హిదాయతుల్లా, మైనరిటీస్ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ బాగ్దాదీ, జేసీ గణేష్ కుమార్, ఏఎస్పీ తుషార్ డూడీ, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హాజరయ్యారు.అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్య ప్రజల జీవితాలకు మరింత భరోసా కల్పించిందన్నారు. అనారోగ్యం బారిన పడ్డవారికి, వారి వైద్యానికి అయ్యే ఖర్చును భరించడమే కాకుండా, వారు పూర్తిగా కోలుకొనే వరకూ ఆరోగ్య ఆసరా నిస్తూ, దేశంలోని ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆరోగ్య ఖర్చు రూ.1000 దాటితే ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేస్తున్న ప్రభుత్వం.. ఇప్పటి వరకు రూ.5,00,000 వరకు ఉన్న వ్యయ పరిమితిని ఇక నుండి రూ.25 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో జిల్లాలో 7.76 లక్షల మంది ఆరోగ్యశ్రీ కార్డుదారులకు మేలు చేకూరనుందన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో జిల్లాలో 2,64,346 చికిత్సలు/తెరపీలకు గాను ఇప్పటి వరకు కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృత స్థాయిలో ప్రచారం చేసేందుకు, ప్రజల్లో అవగాహన పెంచేందుకు.. గ్రామస్థాయిలో సచివాలయ వలంటీర్లు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది.. ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీ నూతన విధివిధానాలని తెలియజేస్తూ.. కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయనున్నారన్నారు. మొదట్లో 1,059 వ్యాధులకు మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తింపజేశారని, ప్రస్తుతం ఆ పరిధిని 3,257 వ్యాధుల వరకు పెంచడం అభినందనీయం అన్నారు. స్థానిక, ఇతర జిల్లాల్లోనే కాకుండా, పొరుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, చెన్నై, బెంగళూరులో కూడా ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందే అవకాశాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజలకు కల్పించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య సేవల పరిధిని పెంచడం ద్వారా జిల్లాలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతోందన్నారు.ఏదైనా కారణాలతో.. పేదలు అనారోగ్యానికి గురైతే.. ఆ కుటుంబానికి కొంత ఆర్థికంగా కూడా ప్రభుత్వం ఆసరాగా కల్పిస్తుండడం గొప్ప విషయం అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఆ రోగి పూర్తిగా కోలుకొనే వరకూ.. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఆసరాపథకం ద్వారా.. రోజుకు రూ.225 చొప్పున నెలకు రూ.5వేలు వరకూ ప్రభుత్వమే చెల్లించి ఆ రోగిని, కుటుంబాన్ని ఆదుకుకోవడం నిజంగా గొప్పవిషయం అన్నారు. కిడ్నీ దయాలసిస్, తలసేమియా తదితర దీర్ఘకాలిక రోగులకు నెలకు రూ.10వేల వరకూ పింఛన్ అందిస్తూ.. వారి కుటుంబాలకు ఆరోగ్య ఆసరాతో పాటు.. ఆర్థిక బాసట కూడా కల్పిస్తోందన్నారు. అంతేకాకుండా.. జనవరి 1వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష 2వ దశ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, సీపీవో వెంకట్రావు, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కో. ఆర్డినేటర్ డా. బాలాంజనేయులు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ నైపుణ్యం అవసరం



కడప, డిసెంబర్ 18 (తరణం బ్యూరో): పోటీ ప్రపంచంలో ప్రతి ఉద్యోగికి, ఉద్యోగార్థికి.. నైపుణ్యత చాలా అవసరం అని.. జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి జి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం కడప నగరం స్మిత్ రోడ్ లోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ లో.. గ్రామీ సచివాలయంలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందికి డిజిటల్ అడ్ సోషల్ మీడియా అవేర్నెస్ ట్రైనింగ్ ప్రోగ్రాం మీద నాలుగు రోజుల జిల్లా సాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి జి. వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. ప్రతి విలేజ్ సచివాలయ ఉద్యోగికి సంవత్సరము లేదా ఆరు మాసములకు ఓసారి పునఃశ్చరణ శిక్ష అనేది అవసర%శీ% శిక్షణ ద్వారా మనము చేసే ప్రతి పని నైపుణ్యంతోను వేగవంతముగాను చేయుటకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగి తన పర్ఫార్మెన్స్ ను పెంచుకోవడానికి అవసరమైన నైపుణ్యం ను, జాబ్ చాట్ సోషల్ మీడియా సర్వీస్ మేటర్ సర్వీస్ రూల్స్ కాంటాక్ట్ రూల్స్ రికార్డుల నిర్వహణ లీగల్ మ్యాటర్స్ ఈ ఆఫీస్ మొదలయిన విషయాలన గురించి క్షుణ్ణముగా తెలుసుకుని తమ ఉద్యోగ బాధ్యతలను, పరిపాలన బాధ్యతలను సమర్థవంతముగా నిర్వహించుకోవలన్నారు. తమ జ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలకు ప్రజలకు వేగవంతముగా చేరవేయాలని తెలియజేశారు.అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సి రామకృష్ణయ్య మాట్లాడుతూ.. శిక్షణ శ్రద్ధగా విని తద్వారా అన్ని రకాల నైపుణ్యమును పెంపొదించుకోవాలని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, రీజనల్ కోఆర్డినేటర్ ఎన్.సుబ్బారామిరెడ్డిపాల్గొన్నారు

# అంగన్వాడీలపై ప్రభుత్వ బెదిరింపు చర్యలు తగదు

**చిట్వేల్ రవికుమార్**



రాజంపేట.డిసెంబర్.18 (తరణం) ప్రతినిధిఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న నిరసనలకు సోమవారం మద్దతుగా ఎలక్ట్రిసిటీ యూనియన్ మరియు. జనసేన. కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి సికిందర్ మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు వారి సమస్యలు పరిష్కారం కోసం సమ్మెచేస్తుంటే సమస్యలు పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమై బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గం అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన చేస్తున్నఅంగన్వాడీలపై పని కట్టుకుని వేధించడం, వారిపై కేసులు నమోదు చేయడందారుణమన్నారు. కొత్త అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ కార్డులు, మౌలిక సదుపా యాల కల్పన విధి నిర్వహణలో చనిపోతే కారుణ్య నియామకాలు, అంగన్వాడీకార్యకర్తలు, హెల్పర్లుకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం ప్రభుత్వానికి మాయని మచ్చ అన్నారు.ఈకార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వరరావుఎలక్ట్రిసిటీ యూనియన్ హరిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహకాంగ్రెస్ పార్టీ రాజంపేట ఇంచార్జ్ పూల భాస్కర్ జనసేన పార్టీ దుర్గయ్యానాగరత్న, శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులుగా మందా శివయ్య



రాజంపేట. డిసెంబర్.18 (తరణం ప్రతినిధి)ఎం ఎస్ పి అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా రాజంపేటకు చెందిన మందా శివయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం రాయచోటి లోని ఎన్జీవో కార్యాలయంలో ఎం ఎస్ పి రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్ర, అన్నమయ్య జిల్లా ఇన్చార్జి రాజు, కడప జిల్లా ఇన్చార్జి శివయ్య, చిత్తూరు జిల్లా ఇన్చార్జి వెంబడి రాధాకృష్ణల ఆధ్వర్యంలో ఎం ఎస్ పి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా జాతి కోసం తాను చేసిన సేవలను గుర్తించి మందా శివయ్యను అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎం ఎస్ పి రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్ర తెలియజేశారు. మందా శివయ్య మాట్లాడుతూ తనపై విశ్వాసంతో తనను జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ బాధ్యతలు అప్పగించినందుకు జాతి అభ్యున్నతి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ అవకాశం రావడానికి కృషి చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి చేమూరు వెంకటేష్, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# భారతి సిమెంట్ వారి ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన .



కమలాపురం: డిసెంబర్ 18(త రణం విలేఖరి) కమలాపురం మండలంలోనీ నల్ల లింగాయపల్లెలో వెలసిన భారతి సిమెంట్ కార్పోరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (బీసీసీపీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సోమవారం స్థానిక 3వ సచివాలయ పరిధిలోని డా.వైఎస్సార్ విలేజ్ క్లినిక్లో కడప నగరంలోని పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 270 మందికి ప్రముఖ కంటి వైద్య నిపుణులు వినోద్ కుమార్ పరీక్షించి వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి చుక్కల మందు, అద్దాలు పంపిణీ చేశారు. శుక్లాలు ఉన్న వారికి పుష్పగిరి ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్సలు చేస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ఉద్యోగి ప్రతాప్ రెడ్డి, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు..

# విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శనతో విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందుతాయి.



రాయచోటి డిసెంబర్ 18 తరణం ప్రతినిధి విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన తోడ్పడుతుందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన ( సైన్స్ ఫెయిర్) లో భాగంగా పాఠశాలలో వివిధ రకాల ప్రాజెక్టుల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడానికి, విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ప్రాజెక్టుల ప్రదర్శన దోహదపడుతుందన్నారు. అనంతరం జిల్లా సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టుల్లో ఉత్తమమైన 3 ప్రాజెక్టులను మండల స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, రవిశంకర్, రెడ్డి శేఖర్, రామయ్య ,నబి రసూల్, ఉపాధ్యాయులు విజయ సారధి రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సామాన్యుడిలా పరీక్షలు చేసుకున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్



ఖానాపూర్ డిసెంబర్ 18(తరణం బ్యూరో) ఖానాపూర్ నియోజకవర్గం లోని గిర్జన ప్రాంతం ఉట్నూర్ ప్రభుత్వాసుపత్రిలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పరీక్షలు చేసుకున్నారు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే ఆస్పత్రిలో రోగుల వివరాలు తెలుసుకొని వైద్య సేవలు ఏ విధంగా జరుగుతున్నాయో విచారించారు ఈ సందర్భంగా అక్కడ సామాన్య మానవుడిగా ఎమ్మెల్యే రక్త పరీక్షలు నిర్వహించి కొన్నారు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను సిబ్బందిని ఆదేశించారు పేద బడుగు బలహీన వర్గానికి చెందిన బొజ్జు పటేల్ వాళ్ల అభ్యున్నతికే పాటు పడతారు అన్నది ఈ సంఘటన రుజువు చేసింది

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.